

# మేడారానికి నలుగురు మంత్రులు

**మంత్రుల రాకతో ఊపందుకోనున్న మేడారం జాతర పనులు**

**పనుల ముగింపు డెడ్‌లైన్ డిసెంబర్ నెలాకరే..**

2లో

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మేడారం జాతర నిర్వహణ పనులలో కొంత వేగం కనబడుతోంది. మాస్టర్ ప్లాన్, మేడారం శాశ్వత అభివృద్ధి ప్రణాళికలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాణం పోస్తోంది. జాతర అభివృద్ధి పనులు, మాస్టర్ ప్లాన్ వంటివి వెయ్యి సంవత్సరాలు చరిత్రలో నిలిచేలా ప్రతిష్టాత్మకంగా నిర్మాణాలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం సమ్మక్క సారలమ్మల గద్దెల సాక్షిగా ఆదివాసి ఆచారాలు సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆదివాసి పూజార్ల సలహాలతో మాస్టర్ ప్లాన్ కు మేడారంలో బీజం వేశారు.




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 12 నవంబర్ 2025 16 పేజీలు


# రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగొద్దు..

**కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్**




ఐనవోలు,ప్రభాతవార్త : మండలంలోని నందనం ప్రాథ మిక వ్యవసాయ సహ కార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మంగళ వారం తనిఖీ చేశారు.

2లో

# ఆ నే(మే)త ఎవరు..?

- గోరంట్ల కుంట శిఖం కబ్జా చేసిన అప్పటి బీఆర్ఎస్... ఇప్పటి కాంగ్రెస్ నేత
- జిల్లా కేంద్రంలో ఖాళీ స్థలం కనబడితే కబ్జా చేయడమే ఆయన నైజం
- పార్టీలు మారుతూ కబ్జాలను కాపాడుకుంటున్న వైనం
- గోరంట్ల బాధితులతో సయోధ్యకు ప్రయత్నం..?

2లో



జయశంకర్ భూపాలపల్లి , ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని గోరంట్లకుంట శిఖం భూమి కబ్జా చేసి వెంచర్ చేసి ప్లాట్స్ విక్రయించిన వైనంపై వార్త పత్రిక మంగళవారం ప్రచురించిన "శిఖం భూముల్లో పాగా" కథనం జిల్లాలో తీవ్ర చర్చనీయంశంగా మారింది. చెరువు శిఖం భూమిని చేరపట్టి ప్లాట్స్ చేసి సామాన్యులకు అంటగట్టిన అధికారపార్టీ నేత ఎవరని ప్రజలు చర్చించుకుంటున్నారు.



## రామప్ప దేవాలయానికి

# భద్రత పెంపు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త : ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన కారుబాంబు బ్లాస్టింగ్ దృశ్య ప్రపంచ వారసత్వ సంపద కలిగిన పాలంపేటలోని రామప్ప దేవాలయానికి పోలీసులు భద్రతను పెంచి కట్టుదిట్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ చల్ల రాజు మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఎస్పీ ఆదేశాల మేరకు రామప్ప దేవాలయానికి భద్రత పెంచామని అన్నారు. దేవాలయం దర్శనానికి వచ్చే భక్తులను సైతం బాంబు స్కాడ్ బృందంచే తనిఖీలు నిర్వహించారు. దేవాలయం పరిసర ప్రాంతాల లో రోజుల తరబడి ద్విచక్ర వాహనాలు కానీ పెద్ద వాహనాలు కానీ పార్కింగ్ చేసినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.



## చత్తీస్‌ఘఢ్‌లో

# ఎన్‌కౌంటర్

**ఆరుగురు మావోయిస్టులు మృతి..?..**

**కొనసాగుతున్న కాల్పులు.. హిడ్మా తల్లిని కలిసిన చత్తీస్‌గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ**



2లో

చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలో మావోయిస్టులే లక్ష్యంగా విశృత కూబింగ్ జరుగుతుంది. ఒక పక్క భారీగా లొంగుబాట్లు జరుగుతుండగా మరో పక్క ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. తాజా నేషనల్ అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి.

ములుగు క్రైం బ్యూరో, ప్రభాతవార్త

## ఆనే(మే)త ఎవరు...?

### గోరంట్ల కుంట శిఖం కబ్జా చేసిన అప్పటి బీఆర్ఎస్...
### ఇప్పటి కాంగ్రెస్ నేత
### జిల్లా కేంద్రంలో ఖాళీ స్థలం కనబడితే కబ్జా చేయడమే ఆయన నైజం
### పార్టీలు మారుతూ కబ్జాలను కాపాడుకుంటున్న వైనం
### గోరంట్ల బాధితులతో సయోధ్యకు ప్రయత్నం....?

**జయశంకర్ భూపాలపల్లి , ప్రభాతవార్త, నవంబరు 11:** జిల్లా కేంద్రంలోని గోరంట్లకుంట శిఖం భూమి కబ్జా చేసి వెంచర్ చేసి ఫ్లాట్స్ విక్రయించిన వైనంపై వార్త పత్రిక మంగళవారం పచ్రురించిన "శిఖం భూముల్లో పాగా" కథనం జిల్లాలో తీవ్ర చర్చనీయంశంగా మారింది. చెరువు శిఖం భూమిని చేరపట్టి ఫ్లాట్స్ చేసి సామాన్యులకు అంటగట్టిన అధికారపార్టీ నేత ఎవరని ప్రజలు చర్చించుకుంటున్నారు. అప్పటి బీఆర్ఎస్ పార్టీలో భూపాలపల్లి మునిసిపాలిటీ కౌన్సిలర్గా చక్రం తిప్పిన నేత కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ఉన్న గోరంట్ల కుంట శిఖంపై కన్నువేసి తన అనుచరులతో కబ్జా ఏకంగా వెంచర్ వేసి ఫ్లాట్స్ అమ్ముకున్న వైనంపై నిఘా వర్గాలు ఆరా తీస్తున్నట్లు సమాచారం. మరోవైపు గోరంట్ల శిఖం ఒక్కటే కాకుండా భాస్కర్గడ్డ వద్ద గల బొబ్బగట్టు కాలువను కబ్జా చేసి వెంచర్‌లో కలుపేసుకున్న వ్యవహారంలో గోరంట్ల కుంట శిఖం కబ్జాదారులే ఉన్నట్లు జిల్లా కేంద్రంలో పెద్దయెత్తున ప్రచారం సాగుతుంది. మరోవైపు ప్రభుత్వ భూములను చేరబడుతూ పైవ్రేటు పట్టా నెంబర్లతో ప్రభుత్వ భూములను నలాకన్వర్షన్ చేసుకుని అమాయకులకు అంటగడుతున్న వైనం వార్త పత్రిక కథనంతో తేటతెల్లం అయ్యింది.. మరోవైపు తన కబ్జాలను కాపాడుతునేందుకు సదరు నేత ఎన్నికల ముందుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం.. ఆపార్టీ అధికారంలోకి రావడం స్థానిక ఎమ్మెల్యే అధికారపార్టీకి చెందిన వ్యక్తి కావడంతో అటు అధికారులు చర్యలు తీసుకునేందుకు వెనుకడుతున్నట్లు సమాచారం. గోరంట్లకుంట శిఖం భూమిలో ఫ్లాట్స్ కొని మోసపోయాం అని గుర్తించి తమ డబ్బులు తమకు చెల్లించాలని ఒత్తిడి తేస్తున్న ఫ్లాట్స్ కొన్నవారితో సదరు అధికార పార్టీ కబ్జా నేత టీం సయోధ్యకు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.





## మేడారానికి నలుగురు మంత్రులు

### మంత్రుల రాకతో ఊపందుకొనున్న మేడారం జాతర పనులు
### పనుల ముగింపు డెడ్ లైన్ డిసెంబర్ నెలాకరే..

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మేడారం జాతర నిర్వహణ పనులలో కొంత వేగం కనబడుతోంది.మాస్టర్ ప్లాన్, మేడారం శాశ్వత అభివృద్ధి ప్రణాళికలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాణం పోస్తోంది. జాతర అభివృద్ధి పనులు, మాస్టర్ ప్లాన్ వంటివి వెయ్యి సంవత్సరాలు చరిత్రలో నిలిచేలా ప్రతిష్టాత్మకంగా నిర్మాణాలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం సమ్మక్క సారలమ్మల గద్దెల సాక్షి గా ఆదివాసి ఆచారాలు సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆదివాసి పూజార్ల సలహాలతో మాస్టర్ ప్లాన్ కు మేడారంలో బీజం వేశారు. ఈ క్రమంలో ఇప్పటికే పలుమార్లు జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క,మంత్రి కొండా సురేఖ మేడారం జాతర పనులు శాఖల వారిగా పర్యవేక్షణ జరిపారు. ఈ క్రమంలో మరోమారు జాతర అభివృద్ధి పనుల పర్యవేక్షణకు నేడు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల పరిశీలనకి మహా జాతర 2026 ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం పాత్రికేయుల సమావేశ నిర్వహించనున్నారు.

## పరిహారం.. పరిహాసం..!

### పంటలు నష్టపోయిన రైతుకు దక్కని చేయూత
### 33 శాతం నష్టం జరిగితేనే అర్హత
### చిన్నకారు రైతులను ఆదుకునేదేవరు
### నష్టపోయిన పంటలు చూసేందుకు ముఖం చాటేసిన వ్యవసాయాధికారులు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్ లో ప్రతి యేటా భారీ వర్షాలు కురిసి పంటలన్ని వరద పాలవుతుండగా, రైతు మాత్రం అప్పుల పాలవుతున్నాడు. ఆరుగాలం శ్రమించి కష్టపడిన పంట చేతికి వచ్చే సమయానికి ఆకాల వర్షాలు రైతు ల ఆశలపై నీళ్లు చళ్ళుతున్నాయి. అదేవిధంగా ఈ ఏడాది కూడా రెండుసార్లు కురిసిన భారీ వర్షాలకు పంటలను వివిధ రకాలుగా గాయపరిచాయి. కొన్నిచోట్ల పంటలు భారీగా దెబ్బతినగా మరికొన్ని చోట్ల స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో 10 నుంచి 32 శాతం వరకు పంట నష్టపోయిన రైతులు ప్రభుత్వ నిబంధన వల్ల నష్టపరిహారం పొందడానికి అవకాశం లేకుండా పోతుంది. వ్యవసాయాధి కారులు నష్టపోయిన పంటలను చూడకుండానే పంటలు ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం నష్ట పోలేదని అంచనాకు వచ్చారు. మొంథా తుఫాన్ రెండు రోజుల పాటు పంటలను, రైతాంగాన్నీ ఆగం చేసిన, ఎలాంటి పంట నష్టం జరుగ లేదని వ్యవసాయాధికారులు చెప్పడం విడ్డురంగా ఉంది. వరి పంట, పత్తి పంటలు నీట మునిగి, వరద ఉధృతికి పంట కొట్టుకు పోయిన అధికారులకు కనిపించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో 2.34 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయగా, 1.84 లక్షల ఎకరాల్లో వరి పంట, 46,385 ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. మండలం లో వరి పంట 17 వేల ఎకరాలు, పత్తి పంట 4800 ఎకరాల్లో సాగుచేశారు. సీజన్ ప్రారంభంలో స్వల్పంగా కురవడంతో రైతులు సాగును ముందుకు తీసుకుపోవడానికి ఇబ్బందులకు గురయ్యారు. రైతుల ఆష్ట కష్టాల ఫలితంగా పంటలు ఎదుగుతున్న క్రమంలో ఆగస్టులో భారీ వర్షం కురిసింది. అక్టోబర్లో మొంథ తుఫాన్ వల్ల జిల్లాలో రికార్డు స్థాయి లో వర్షాలు కురిసాయి. వర్షాలు గంగా కాకుండా తక్కువ మయంలో ఎక్కువ వర్షం డంతో వరద బీభత్సం జరిగింది. ఈ భారీ వానలు పంట పొలాలపై విరుచుకుపడ్డాయి. వర్షం తీవ్రంగా కురవడంతో పొట్ట కొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి, నెలకు ఒరిగిపోయాయి. ఇక కోత కోసి తేమశాతాన్ని తగ్గించడానికి రోడ్లపై, మార్కెట్ యార్డు, ఐకెపి సెంటర్ల లో ధాన్యం అరబోశారు.వివిధ రకాల ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయి నప్పుడు ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి, అండగా నిలబడడానికి నష్టపరిహారాన్ని అందజేస్తుంది. ఇందులో భాగంగా 33 శాతం కన్న పంట ఎక్కువగా నష్టపోయిన రైతులను మాత్రమే బాధితులుగా గుర్తి స్తుంది. వారి పంట పొలాలను విస్తీర్ణాన్ని ఎంపిక చేస్తుంది. మరికొన్ని పరిశీలించి 33 శాతం కన్నా ఎక్కువగా నష్టపోయినట్లు అనిపిస్తే ఏఈవోలు వీటి ద్వారా వంటల నష్టాన్ని అంచనా వేసి, నివేదికను రూపొందించి అధికారులకు అందజేస్తారు. భారీ వర్షాలు కురిసిన సందర్భంలో వరద నీరు పంట పొలాల్లోకి నేరుగా ప్రవహిస్తుంది. రాలిన గింజలను ముంచేస్తుంది. కొన్ని సందర్భాల్లో కొన్ని సందర్భాల్లో పంట పొలాల్లో ఇసుక మేటలు. ఏర్పడతాయి. ఈ సందర్భాలలో నష్టపోయిన పంటలు స్పష్టంగా కనిపించవు. కొన్ని నష్టాలు శాస్త్రీయ అంచనాలకు అందవు. అశాస్త్రీయ అంచనాలు రైతులకు మేలు కలిగించవు. పంట సాగు చేసిన రైతులకు మాత్రమే ఎంత పంట వేసింది, ఎంత నష్టం వచ్చిందోకొంత అవగాహన ఉంటుంది. వారి అవగాహనను అధికారులు పరిగణనలోకి తీసుకోరు.ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో తీరుగా వర్షం కురుస్తుంది. ప్రభుత్వం శాస్త్రీయంగా నష్టం అంచనాను వేయాలి. ఎంత నష్టపోతే అంత నష్ట పరిహారాన్ని అందించాలి. నెలల తరబడి కష్టం చేసి పంట పండిస్తే వానలు దెబ్బతీస్తున్నాయి. పెట్టిన పెట్టుబడులు కూడా మట్టి కొట్టుకుపోతున్నాయి. వ్యవసాయం చేసి ఏం లాభం అనిపిస్తుంది. వానదెబ్బలు తగిలినప్పుడు సర్కారు అండగా నిలిస్తేనే వ్యవసాయం పండుగ అవుతుంది, లేకుంటే దండుగ అవుతుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి నష్టపోయిన పంటలకు పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.







## చత్తీస్ఘడ్‌లో ఎన్‌కౌంటర్

### ఆరుగురు మావోయిస్టులు మృతి..?.. కొనసాగతున్న కాల్పులు
### హిడ్మా తల్లిని కలిసిన చత్తీస్గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ

**ములుగు క్రైం బ్యూరో ప్రభాతవార్త :** చత్తీస్గఢ్ అటవి ప్రాంతంలో మావోయిస్టు లే లక్షంగా విశృత కూబింగ్ జరుగుతుంది. ఒక పక్క భారీగా లొంగుబాట్లు జరుగుతుండగా మరో పక్క ఎదురుకాల్పులు జరుగుతున్నాయి.తాజా నేషనల్ అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు మావోయిస్టుల మద్య ఎదురు కాల్పులు జరిగాయి.ఈ ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు తెలిసింది.నేషనల్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు ఉన్న రన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు నక్సల్ తారసపడటంతో ఇరువురి మద్య కాల్పులు జరిగాయి.కాల్పుల్లో నలుగురు మృతిచెందగా మరికొంత మంది గాయపడినట్లు తెలుస్తుంది.ఎన్ కౌంటర్ ప్రాంతంలో అగ్ర నాయకులు ఉన్నట్లు తెలిసింది.అయితే ఎన్ కౌంటర్ పై పోలీసు ఉన్నతాధికారులు అధికారికంగా దృవీకరించలేదు..హిడ్మా తల్లిన కలిసిన చత్తీస్గఢ్ హోం మంత్రి విజయ్ శమ్మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పిఎల్ జిఏ ఒకట బెటాలియన్ కమాండర్ మావోయిస్టు అగ్రనేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిఘా వర్గాల కళ్లుకప్పి తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ నేత మడివి హిడ్మ ఇలాక ( పువ్వర్తి ) గ్రామంలో చత్తీస్గఢ్ హోంశాఖ మంత్రి విజయ్ శర్మ పర్యటించారు.ముందుగా పువ్వర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన బేస్ క్యాంపులో ప్రత్యేక హెలికాప్టర్ లో చేరుకున్న ఆయన అక్కడ అధికారుల తో సమావేశం అయిన అనంతరం సమీపంలోని హిడ్మా ఇంటికి చేరుకున్నారు.;అక్కడ హిడ్మా తల్లితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఆమె యోగ క్షేమాలను తెలుసుకున్న ఆయన ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహయ సహకారాలు అందిస్తామని అన్నారు.గ్రామస్తులతో మాట్లాడి వారి యోగ క్షేమాలు అడిగితెలుసుకున్నారు.అనంతరం హిడ్మా తల్లితో గ్రామస్తులతో కలిసి భోజనం వేసారు.హిడ్మా లొంగిపొవాలని కుటుంబ సభ్యులకు సూచించినట్లు సమాచారం.

### లొంగిపో...బిడ్డ

మావోయిస్టు అగ్రనేత హిడ్మా పొలీసులకు లొంగిపొవాలని హిడ్మా తల్లి హోం మంత్రి విజయ్ శర్మ సమక్షంలో వెడుకుంది..ఉద్యమ బాట విడి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని కలిసి జీవిద్దామని వేడుకున్నట్లు తెలిసింది.

## రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగొద్దు..

### కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్

**ఐనవోలు,ప్రభాతవార్త :** మండలంలోని నందనం ప్రాథ మిక వ్యవసాయ సహకార సం ఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మంగళవారం తనిఖీ చే శారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొను గోలు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఫంగస్ ఏర్పడిన వరి ధాన్యం, ఆన్లైన్ చేసుకొని రైతుల ధాన్యం కొనుగోలుపై ప్రతిపాన పంపి సమస్య పరిష్కరిస్తాన్నారు. మిల్లర్ల కేటాయింపు జర గలేదని కలెక్టర్ దృష్టికి సొసైటీ నిర్వాహకులు తీసుకెళ్లగా వెంటనే డిసిఓతో చరవాణి ద్వారా మాట్లాడి కేటాయించారు. అనంతరం సొసైటీ మార్ట్, తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకరెడ్డి, మార్కెఫెడ్ డిఎం శ్యామ్,డి సిఓ సంజీవ రెడ్డి,తాసిల్దార్ విక్రమ్ కుమార్, ఏవో సునీల్ కుమార్ రెడ్డి,సొసైటీ వైస్ చై ర్మన్ తక్కలపల్లి చంద్రరావు, సొసైటీ డైరెక్టర్లు,సీఈవో సంపత్,ఏఈఓ హీన, తదితరులున్నారు.



# విద్యార్థి ఉద్యమాల దిక్సూచి దుస్సా చేరాలు

**-విద్యార్థి అమరవీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి**

**-శాస్త్రీయ విద్య సాధన కోసం పోరాడుదాం**

**-పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు**

నల్లబెల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త

విప్లవ విద్యార్థి ఉద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలు త్యాగం చేసిన విప్లవ విద్యార్థి వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని, ప్రస్తుతం దేశంలో ,రాష్ట్రంలో కొనసాగుతున్న విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచిలా కామ్రేడ్ దుస్సా చేరాలు నిలిచాడని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు అన్నారు.మంగళవారం నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో నవంబర్ 5 నుండి 11 వరకు విప్లవ విద్యార్థి అమరవీరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా




దుస్సా చేరాలు స్తూపంపై బిగిపిడికి జెండాను ఎగురవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య రంగాన్ని ప్రైవేట్, కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పి పూర్తిగా వ్యాపారమయం చేశారని మండిపడ్డారు. దేశంలోని పేదలకు ఉచితంగా నాణ్యమైన సమాన విద్యను అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని కాషాయీకరిస్తూ విద్యార్థుల మెదల్లలో అందత్వంతో కూడిన మూఢనమ్మకాలు,కుల, మత విద్వేష విష బీజాలు నాటుతూ భావి భారత పౌరు లను కుల, మతోన్మాదులుగా మార్చే కుట్రలకు పాల్పడుతున్నదని తీవ్రంగా ఆక్షేపించారు. దేశంలో కుల,మత విద్వేషాల పట్ల, దేవాలయాల అభివృద్ధి పట్ల ఉన్న శ్రద్ధ విద్యాసంస్థల అభివృద్ధి పట్ల లేదని మండిపడ్డారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా దళిత, గిరిజన, బడుగు, బలహీన, ముస్లిం, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు నేటికీ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని అన్నారు.నేటి విద్యార్థులంతా విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం, శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్ జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్, జిల్లా నాయకులు వి.కావ్య, పి.అనూష, గణేష్, సాధన, డివిజన్ నాయకులు సురేష్, శ్యామ్, రాకేష్, శ్వేత, సంధ్య, చరణ్ ,కళ్యాణ్, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# 13న నర్సంపేటలో బిసి జెఏసి ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్ష

నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త

నవంబర్ 13వ తేదీన ఏమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రహరీ గోడ ముందు ధర్మ పోరాట దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, బిసి జెఏసీ జిల్లా కొచైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు అష్టాంగ ఆందోళనల కార్యక్రమాలలో భాగంగా ఈనెల 13వ తేదీ గురువారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా



బిసిల ధర్మ పోరాట దీక్షలు చేపట్టాలని బిసి జేఏసి నిర్ణయించడం జరిగిందని అన్నారు. కావున 13వ తేదీన నర్సంపేట పట్టణంలోని ప్రధాన రహదారి అమరవీరుల స్థూపం దగ్గరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న ప్రహరీ గోడ ముందు నిర్వహించే ధర్మ పోరాట దీక్ష కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో పాటు బీసీ జేఏసీ నేతలకు, బీసీ సంఘాలకు, కుల సంఘాలకు, విద్యార్థి, యువజన, మహిళ, ఉద్యోగ సంఘాలకు ధర్మ పోరాట దీక్ష లో పాల్గొని విజయవంతం చేయాలని బిసి జెఏసి కమిటీ విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, బీసీ నాయకులు మేరుగు శంకర్ లింగం, కొలిపాక సుధాకర్, శీరంశెట్టి రాజేందర్ పెరక, మద్దెల కొమురయ్య యాదవ్‌లు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

నల్లబెల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త

ప్రైవేటు పాఠశాలలో ఎంపికైన ఎస్సీ, ఎస్టీ నిరుపేద విద్యార్థుల పెండింగ్‌లో ఉన్న ఫీజు బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పెండింగ్ బిల్లులకు సంబంధించిన వినతిపత్రాన్ని అందించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు ఎస్సీ అభివృద్ధి శాఖ ఐటీడీఏ ద్వారా ఎస్సీ, ఎస్టీ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు లాటరీ పద్ధతి ద్వారా ప్రైవేటు పాఠశాలల్లో చదువుకునేందుకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఒకటో తరగతి నుండి నాల్గో తరగతి వరకు విద్యార్థులను డేస్కాలర్లుగా ఐదవ తరగతి నుండి పదో తరగతి వరకు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఎంపిక చేసిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో గత మూడు సంవత్సరాల నుండి ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం అందించే ఫీజు బకాయిలు, విడుదల చేయకపోవడంతో ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి ఉప ముఖ్యమంత్రి అయినటు వంటి బట్టివిక్రమార్క 45 శాతం పెండింగ్ బిల్లులను మొదటి విడుత తక్షణమే విడుదల చేస్తామని పత్రికా ముఖంగా ప్రకటించి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో దసరా కొలువులకు ముందు అందిస్తామని పేర్కొన్నప్పటికి ఇప్పటి వరకు ఆ నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రైవేటు పాఠశాలల నుండి నోటీసులు అందాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బెస్ట్



అవేలబుల్ స్కీమ్ విద్యార్థినీ విద్యార్థులను కాపాడేం దుకు నిధులు విడుదల చేసి ఆ విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సత్య శారద ద్వారా వినతి పత్రాన్ని అంద జేయడం జరిగిందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ప్రభుత్వం పెద్ద పీట వేసి నిరుపేద విద్యార్థులకు చేయూతనివ్వాలని ఆయన కోరారు.

## నేరాలు-దారుణాలు

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరనీయం

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరనీయమని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు.భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశం హాలులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు చరస్మరణీయమని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..మౌలానా అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీణ్యత ఉందన్నారు. హిందూ, ముస్లింల ఐక్యత ఆధారంగా ఆల్ బలగ్ అనే పత్రికను ప్రారంభించి భారత జాతీయ వాదిగా పేరుగాంచారన్నారు. ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్రోద్యమంలో పాల్గొనేలా కీలకపాత్ర పోషించారన్నారని తెలిపారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన మోలానాకు మరణాంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించిందన్నారు. విద్య లేకుండా దేశం అభివృద్ధి చెందదని, విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా పేర్కొన్న మోలానా భారత విద్యావ్యవస్థకు బలమైన పునాదివేసిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాజేందర్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, ఆర్అండ్‌బి ఈఈ రమేష్, ఏఓ మురళీధర్, పర్యవేక్షకులు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-బీజేపీ మాజీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి**

కాటారం, నవంబర్ 11, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ అందించడంతో పేద, మధ్య తరగతి మహిళలు పొగ రహిత వంటకు అలవాటు పడి ఆరోగ్య సమస్యలు తగ్గుపడడంతో పాటు పర్యావరణం శుభ్రంగా ఉంటుందన్నారు. కాటారం మండలంలో అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం కోసం స్థానిక గ్యాస్ ఏజెన్సీలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పాస్ ఫొటోలు, ఓటరు ఐడీ, ఫోన్ నంబర్లు అందచేసి ఈ పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కాటారం వార్త

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

-మండల నూతన స్పెషల్ ఆఫీసర్ బాపురావు

మల్హార్‌రావు, నవంబర్ 11, ప్రభాతవార్త



మండలకేంద్రమైన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నూతన మండల ప్రత్యేక అధికారిగా నియమితులైన జే. బాపురావు (జిల్లా వ్యవసాయ శాఖ అధికారి) మండలంలోని వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాలలో తాగునీటి సమస్య, పారిశుధ్య సమస్య తలెత్తకుండా చూడాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అదేవిధంగా వరి కోతలు ప్రారంభమవుతున్న దశలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణలో రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో ఆధ్వర్యంలో కార్యదర్శులు ప్రత్యేక అధికారికి శాలువాతో సన్మానం చేశారు. ఎంపీడీవో కె.క్రాంతి కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీజ, ఎంపీఓ విక్రమ్, ఏపీవో గిరి హరీష్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

-మహిళలకు రూ.2500..

ఉపాధి కూలీలకు రూ.12వేలు చెల్లించాలి

మల్హార్‌రావు, నవంబర్ 11, ప్రభాతవార్త

మల్హార్‌రావు మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లో భాగమైన ఉపాది కూలీలకు 12 వేలు, మహిళలకు 2500 రూపాయలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.రెండు సంవత్సరాలు గడుస్తున్న కుడా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని వాపోయారు.ఇప్పకైనా రెండు సంవత్సరాల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అసంఘటిత కార్మికుల సమస్యలతో వివిధ కార్మికుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కారించాలి.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షం లో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ప్రజలందరిని కలుపుకొని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి సందీప్, శనిగరం సుఖక్క, శనిగరం సమ్మక్క, మారుపాక నగేష్, రాజయ్య, లక్ష్మి ్మ, పోసక్కా, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్చి నిర్మాణంలో జాప్యం పట్ల ఆగ్రహం

-పనుల్లో ఇంత అలసత్వమా

చర్యలు తప్పవని హెచ్చరిక

-డిసెంబర్ లోగా పనులు

పూర్తికాకుంటే చర్యలు తప్పవు..

-దేవాదాయ శాఖ ఇంచార్జ్

కమీషనర్ హరీష్

మహదేవపూర్, నవంబర్ 11, ప్రభాతవార్త



కాళేశ్వరం గోదావరి మెయిన్ ఘాట్ వద్ద జరుగుతున్న ఆర్చి నిర్మాణంలో జాప్యం పట్ల దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన పనుల్లో ఇంత అలసత్వమా చర్యలు తప్పవని హెచ్చరించారు. మళ్ళీ తాను డిసెంబర్ లో వస్తానని అప్పటి వరకు పనులు పూర్తి చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దేవాలయ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై షెడ్యూల్ తయారు చేయాలని సూచించారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా చేపట్టిన ఆర్చి నిర్మాణం ఇంతవరకు పూర్తి చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి పనులు ప్రతిష్టాత్మకమైనవని, భక్తుల నమ్మకానికి భంగం కలగకుండా అత్యుత్తమ నాణ్యత పాటించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తుచేశారు. పనుల్లో వేగం, పారదర్శకత తప్పనిసరి ఉండాలని నిరక్ష ్యల్లి చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.అంతకుముందు రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, దేవాదాయశాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి సరస్వతి ఘాటును సందర్శించారు.

## స్వామి వారిని దర్శించుకున్న అధికారులు

-పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

-ఆశీర్వచనం, శేషవస్త్రాలు, తీర్థప్రసాదాల అందజేత

మహదేవపూర్, నవంబర్ 11, ప్రభాతవార్త



శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామిని మంగళవారం రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, దేవాదాయ శాఖ ఇంచార్జ్ కమీషనర్ హరీష్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు, దేవాదాయశాఖ అధికారులు పూర్ణకుంభం, మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. శుభానంద దేవి అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు అధికారులకు ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, ఆలయ ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ బాంబు సంఘటన చాలా బాధాకరం

-సంఘటనకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలి..

-తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్

కాటారం, నవంబర్ 11, ప్రభాతవార్త



ఢిల్లీలో జరిగిన బాంబు దాడి తనను కలిచివేసిందని తెలంగాణ ప్రజాప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం నిర్వహిం చిన సమావేశంలో మాట్లాడుతూ..దాడిలో మరణించిన వాళ్లకు సంతాపం తెలియజేస్తూ బాధితుల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానని, ఇలాంటి దాడులకు పాల్పడిన దోషులను ఎట్టి పరిస్థితుల్లోను వదిలిపెట్టొద్దని, వారిని కఠినంగా శిక్షి ంచాలన్నారు. దాడిపై సమగ్ర దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారికి స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆ దేవున్ని వేడుకున్నట్లు పీక కిరణ్ తెలిపారు.

## క్షేత్ర సందర్శనలు విద్యార్థులలో ఆసక్తి పెంపొందిస్తాయి

-ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ కరుణాకర్ రావు

-పట్టు పరిశ్రమలో ఆదర్శ విద్యార్థుల అనుభవాత్మక అధ్యయనం

కాటారం, నవంబర్ 11, ప్రభాతవార్త



కాటారం మండకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు "సిల్క్ టూ స్కిల్" కార్యక్రమంలో భాగంగా కాటారం-మహదేవపూర్ మధ్యలో గల అడవి ప్రాంతంలోని టస్సర్ పట్టు పరిశ్రమను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు టస్సర్ పట్టు పురుగుల పెంపకం, పట్టు తీయడం, తంతు తయారీ, వస్త్ర నేయడం వంటి ప్రక్రియలను ప్రత్యక్షంగా గమనించారు. అదేవిధంగా విద్యార్థులు టస్సర్ కాలనీని సందర్శించి, పట్టుతో వస్త్రాలను తయారు చేసే విధానం, ఉపయోగించే యంత్రాల రకాలు, వృత్తిదారుల జీవనశైలి, లాభ-నష్టాలు వంటి అంశాలను అనుభవాత్మక అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా సెరికల్చర్ అధికారి సమ్మయ్య పట్టు ఉత్పత్తి విధానం, రైతుల పాత్ర, పట్టు పరిశ్రమ గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కలిగించే ప్రాముఖ్యతపై వివరించారు. విద్యార్థులు ఆసక్తిగా ప్రశ్నలు అడిగి, ప్రాయోగిక జ్ఞానం పొందారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావులు మాట్లాడుతూ..ఈ రకమైన క్షేత్ర సందర్శనలు విద్యార్థుల్లో సాంకేతిక అవగాహన, పరిశోధనా దృక్పథం, వృత్తి విద్య పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయన్నారు. ఆదర్శ హైస్కూల్ విద్యార్థులను పుస్తక జ్ఞానం తో పాటు జీవిత నైపుణ్యాలు, విలువల ఆధారిత విద్య పై దృష్టి సారించేలా తీర్చిదిద్దుతోందన్నారు. 21 వ విద్య విధానంలో భాగంగా చదువు, పరిశీలన, అన్వయించడం వంటి అంశాలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, అక్బర్, శ్రీశైలం, శిరీష, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



# స్వయం కృషి ఉద్యమానికి రామారెడ్డి సేవలు మరువలేనివి

**-సిడిఎఫ్ అధ్యక్షురాలు కాసర్ల జయప్రద**

నర్సంపేట,నవంబర్ 11, ప్రభాతవార్త



స్వయం కృషి ఉద్యమానికి రామారెడ్డి అందించిన సేవలు మరువలేనివని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిడిఎఫ్ అధ్యక్షురాలు కాసర్ల జయప్రద అన్నారు. సహకార వికాస సంస్థ వ్యవస్థాపకులు,స్వకృషి సహకార ఉద్యమం ప్రథమ కార్యకర్త మామిడి రామారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా ఆయన సంతాప సభ నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ రిసార్ట్ లో మంగళవారం నిర్వహించారు.సిడీఎఫ్ ఆధ్వర్యంలో నర్సంపేట క్లస్టర్ పరిధిలోని దుగ్గొండి, నర్సంపేట, మందపల్లి, ముగ్దుంపురం,ఊకల్ మహిళా, పురుషుల పొదుపు సమితీల పరిధిలోని సంఘాల ప్రతినిధులతో కలిసి సంతాప సభ ఏర్పాటు చేశారు.ముందుగా రామారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వకృషి సహకార ఉద్యమంలో రామారెడ్డి చేసిన సేవలు,సహకార వికాస సంస్థ ఏర్పాటు చేసి సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటైన మహిళా,పురుషుల పొదుపు సంఘాల ప్రజలకు అందుతున్న సమాచారం ఫలాల పట్ల పలు సంఘాల ప్రతినిధులు గుర్తుకు చేశారు.సహకార వికాస సంస్థ అధ్యక్షురాలు కాసర్ల జయప్రద మాట్లాడుతూ మామిడి రామారెడ్డి హైదారాబాద్ లో జన్మించిన ఆయన గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలు,ప్రజలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష ్యంతో నిస్వార్థంగా సీడీఎఫ్ ను వరంగల్ జిల్లా కేంద్రంలో ఆనాడు ఏర్పాటు చేయగా నేడు ఆ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్థానం లాంటి హోదా వచ్చిన నేపథ్యంలో స్వకృషి సహకార ఉద్యమాన్ని మారుమూల గ్రామాల్లోని తీసుకచ్చారని ఆమె తెలియజేశారు. రామారెడ్డి ఆశయ సాధనే ధ్యేయంగా సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాటుపడాలని ఈ సందర్భంగా కోరారు.ఈ సంతాప సభలో సిడీఎఫ్ మేనేజర్ లక్ష ్మణ్ ,కోశాధికారి రేవతి,వికాస,సహా వికాస అధికారులు రవీందర్, భాస్కర్, స్రవంతి,స ివిత,సమితిల అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్, కుమారస్వామి, రాజు, రత్నాకర్ రెడ్డి, శ్రీదేవి లక్ష్మి ్మ లక్ష్మి ్మ యాదమ్మ లావణ్య సవిత,దాన్య విత్తన సంఘం అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, నామాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్ష

నెక్కొండ, నవంబర్ 11, ప్రభాతవార్త

నెక్కొండ మండల పెన్షనర్స్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ సంఘం ఆధ్వర్యంలో కంటి పరీక్ష, న్యూట్రిషన్ శిబిరం నేడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వరంగల్ శరత్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో నెక్కొండలోని పెన్షనర్స్ నిలయంలో ఏర్పాటు చేయబడింది.అసోసియేషన్ అధ్యక్షుడు ఘటిక మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పెన్షనర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. వృద్ధుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించారు. పోషకాహారంపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష ్యంగా ఈ శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో వడ్డే పరమేశ్వర్, ఇదునూరి యాకయ్య, మెట్టు నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలి

చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త

జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా అందించే అవకాశాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎంపిడివో వెంకట శివానంద్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధిహామిని పెంపొందించేందుకు కార్యచరణ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండలానికి 44 పశువుల షెడ్లు, 8 పౌల్ట్రీ షెడ్లు, 9 మేకుల షెడ్లు, 5 అజోల్ల యూనిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. గతంలో కొన్ని పనులు ప్రారంభం అయ్యాయన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్లతో సమన్వయం చేసుకొని వీటికోసం ముఖ్య లబ్ధిదారులు త్వరితగతిన పనులు చేపట్టాలన్నారు.

## బాల్యవివాహాలను నిర్మూలించాలి

దుగ్గొండి, నవంబర్ 11, ప్రభాతవార్త



వయసు నిండని పిల్లలలకు వివాహాలు చేస్తే అనారోగ్యాల భారిన పడుతారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో మంగళవారం బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోస్టర్‌ను ఆవిష్కరించారు. బాల్యవివాహాల నిరోదక చట్టం 2006ను వివరించారు. బాల్యవివాహాలు తీసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్‌జీవో కల్పన, ఉపాధ్యాయులు సంధ్యారాణి, మహేష్, ఎస్‌కె.అహ్మద్, శ్రీనివాస్, పీడీ ఐలయ్య, కిరణ్‌కుమార్, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, నవంబర్ 11, ప్రభాతవార్త



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంను సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రాజ్యతండా గ్రామంలో సోమవారం ఉపాధిహామి పథకంపై గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధిహామి పథకం నిరుపేదలకు వరంలాంటిదని అన్నారు. గ్రామాల్లో పనులను ఎంపిక చేసుకోవాలన్నారు. ప్రణాళికతో పనులు చేసుకోవాలన్నారు. వలసలు నివారించి ఉపాధిహామిలో కూలీలుగా పని చేయాలన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలీ ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి స్రవంతి, టెక్నికల్ అసిస్టెంట్ భద్రునాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైనారిటీ దినోత్సవ వేడుకలు

నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త



పట్టణంలోని మైనారిటీ స్కూల్‌లో మైనారిటీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. సంపత్ ప్రసంగిస్తూ, విద్యార్థులు ప్రభుత్వము అందిస్తున్న అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్తులో బంగారు బాటలు నడవాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత యూనిఫారాలు, నోట్‌బుక్స్, ఆరోగ్యకరమైన ఆహారం వంటి సదుపాయాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని, అలాగే క్రీడల్లో కూడా ప్రథమ స్థానంలో నిలవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్ కాంతారావు, పి.ఆర్.టి.యూ. జిల్లా అధ్యక్షుడు ఎడునోరి రవీందర్ రెడ్డి, కార్యదర్శి మహేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీపాల గారు, కోఆర్డినేటర్లు బి. కల్పనా దేవి, పి. శైలజ, జి. సంధ్యారాణి, బి. రాజితతో పాటు అన్ని సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్

ఐనవోలు,ప్రభాతవార్త



మండలంలోని నందనం ప్రాథ మిక వ్యవసాయ సహకార సం ఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చే సిన వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబ రిష్ మంగళవారం తనిఖీ చే శారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.రైతులకు ఎలాం టి ఇబ్బంది కలగకుండా కొను గోలు త్వరితగతిన పూర్తి చే యాలని నిర్వాహకులకు సూ చించారు.ఫంగస్ ఏర్పడిన వరి ధాన్యం,ఆన్లైన్ చేసుకొని రైతుల ధాన్యం కొనుగోలుపై ప్రతిపాన పంపి సమస్య పరిష్కరిస్తాన్నారు.మిల్లర్ల కేటాయింపు జర గలేదని కలెక్టర్ దృష్టికి సొసైటీ నిర్వాహకులు తీసుకెళ్లగా వెం టనే డిసిఓతో చరవాణి ద్వారా మాట్లాడి కేటాయించారు.అనంతరం సొసైటీ మార్ట్,తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రిశీలించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకరెడ్డి, మార్క్ఫెడ్ డిఎం శ్యామ్,డి సిఒ సంజీవ రెడ్డి,తాసిల్దార్ విక్రమ్ కుమార్, ఏవో సునీల్ కుమార్ రెడ్డి,సొసైటీ వైస్ చై ర్మన్ తక్కలపల్లి చందర్రావు, సొసైటీ డైరెక్టర్లు,సీఈవో సంప త్,ఏఈఓ హీన,తదితరులు న్నారు.

## వ్యాసరచన పోటిలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థిని



చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి చిలపాక ద్రాక్షాయని తెలంగాణ గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్, టిసాట్ ఆధ్వర్యంలో మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో “ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వలన లాభమా? నష్టమా?” అనే అంశంపై ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. గైడ్ టీచరుగా ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు గజవెల్లి సుందర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి బి. రంగయ్య నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతికతపై లోతైన అవగాహన పెంచుకోవడం అవసరమని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సమగ్ర అవగాహన పెంపొందించు కోవాలని, డిజిటల్ విద్యను ఉపయోగించుకోవాలని, ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ సాధించి విజేతగా నిలవాలని కోరారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త



మండలం లోని మాదన్నపేట, చేక్రంత ండా, కమ్మపల్లి ,చలపర్తి గ్రామాలలో మిరప పంట క్షేత్రాలను తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.విజయ భాస్కర్ సందర్శించి పరిశీలించారు. ప్రస్తుతం మిరప శాఖీయ దశలో ఉంది. మిరపలో వేరు కుళ్ళు తెగులు అలాగే ఆకు ముడత ప్రధానమైన సమస్యలు వేరు కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ అనే మందును 3 గ్రాములు లీటర్ నీటిని కలుపుకొని మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలన్నారు. ఆకు ముడత నివారణకు తెల్ల దోమలను అరికట్టడానికి ఎకరాన 15 నుండి 20 పసుపు రంగు జిగురు అట్టలను అలాగే తామర పురుగుల నుంచి కాపాడుకోవడానికి 20 నుండి 30 నీలం రంగు జిగురటాలను పొలమంతటా అమర్చుకోవాలి. అదేవిధంగా రసం పిలిచే పురుగులు నివారణకు ఫిప్రోనిల్ 2 మి. లీ. ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా రాజ్ కుమార్, డా ప్రశాంత్, మండల వ్యవసాయ అధికారి శ్రీ. కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి అభీద్ హుస్సేన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,









సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ వరంగల్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, ఐక్యత పాదయాత్ర ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయా లన్నారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతి పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేశానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిచే ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025" అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించబడే ఒక కార్యక్రమం అని అన్నారు. ఈ మార్చ్, ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని జరుపుకుంటూ దేశ ఐక్యతను చాటి చెబుతుందని అన్నారు. ప్రతీ జిల్లా వ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందనీ దీనిలో భాగంగా ఈ రోజు ములుగు జిల్లా కేంద్రం లో నిర్వహించు కోవడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, డి వై ఎస్ ఓ సర్దార్ సింగ్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నామినేటెడ్ సభ్యులు రమేష్, హరీష్, మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 1000 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలాన అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి






## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త,** స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలాన అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ మరువలేమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం భారతరత్న మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి, "నేషినల్ ఎడ్యుకేషన్ డే", "మైనారిటీ వెల్ఫేర్ డే" 11 నవంబర్ ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో జయంతి ఉత్సవ సంబరాలను నిర్వహిస్తుందని తెలిపారు. మోలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీణ్యత ఎ ం దా రన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్నారని, ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్రోద్యమంలో పాల్గొనేలా కీలకపాత్ర పోషించారన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన మోలానాకు మరణాంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించిందన్నారు. విద్య లేకుండా దేశము అభివృద్ధి చెందదని, విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా పేర్కొన్న మోలానా భారత విద్యావ్యవస్థకు బలమైన పునాదివేసిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సర్దార్ సింగ్, డి ఎం రాంపతి, డి పి ఆర్ ఓ రఫిక్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మహేష్ బాబు, మంజుల, సలీం, రవీందర్, కలెక్టరేట్ ఆవరణం లోని కార్యాలయాల సిబ్బంది, సంబంధిత శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పేలుడు ఘటన.
# కాజీపేట రైల్వే స్టేషన్లో తనిఖీలు..



**నవంబర్ 11 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)**

ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా కాజీపేట రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను సీఐ సుధాకర్ రెడ్డి నేతృత్వంలో తనిఖీలు చేపట్టారు. ప్లాట్ఫాంపై ఉన్న ప్రయాణికులను, అనుమానితులను, వారి లగేజ్ బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి అందించాలని సీఐ సూచించారు

# ములుగు వార్త

## నేడు మేడారానికి మంత్రుల రాక

### కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు చింత క్రాంతి

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



బుధవారం ఉదయం 10:00 గంటలకు మేడారం సమ్మక్క సారలమ్మల జాతర అభివృద్ధి పనులను పరిశీలించుటకు, రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి దనసరి సీతక్క విచ్చేస్తు న్నారు. కావున తాడ్వాయి, గోవింద రావుపేట మండలాలలో ఉన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నేతలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు చింత క్రాంతి కోరారు.

## జాతీయ సాహస శిబిరానికి ఎంపికైన ఎన్ఎస్ఎస్ విద్యార్థి లక్ష్మణ్

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 11 ప్రభాతవార్త :**



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఎన్ఎస్ఎస్ నాలుగవ యూనిట్ వాలంటీర్ సిహెచ్. లక్మణ్ హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరగనున్న జాతీయ సాహస శిబిరంలో పాల్గొనడానికి ఎంపికైన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరిజ్యోతి అభినందించి మాట్లాడుతూ లక్ష్మణ్ ఎంపిక కళాశాలకు, ఎన్ఎస్ఎస్ యూనిట్‌కు గర్వకారణం అని, ఇటువంటి సాహస శిబిరాల్లో పాల్గొనుటకు జరిగే ఎంపిక వాలంటీర్ల యొక్క అంకితభావం, క్రమశిక్షణ ఎన్ఎస్ఎస్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. లక్ష్మణ్ ఎంపిక ఇతర వాలంటీర్లకు ఉత్సాహం, నిబద్ధతతో జాతీయసేవలో చురుకుగా పాల్గొనడానికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల నాలుగవ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అజ్మీరా రమేష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఎస్. రహెమాన్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సెల్ట్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ తరగతులు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 11 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ "సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (సెల్ట్) ఆధ్వర్యంలో ఆరు వారాల (40రోజుల) స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్ కోర్సు ఈనెల 21నుండి డిసెంబర్ 31వరకు నిర్వహించబడనుందని సెల్ట్ సంచాలకులు డాక్టర్ ఆర్. మేఘనారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న కాంపస్ విద్యార్థులు రూ. 200ను, అలాగే ఉద్యోగులు, నిరుద్యోగులు, గృహిణీలు ఇతరులు రూ.1500 ప్రిన్సిపాల్ కార్యాలయంలోని నాన్ యూనివర్సిటీ ఫండ్ అకౌంట్‌లో ఈనెల 20వ తేదీలోపు చెల్లించి కోర్సులో చేరవచ్చని ఆమె తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికై మార్గదర్శనం


**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

మండలంలోని ఐలాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పొలాస కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని కొనసాగిస్తూ కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహమూర్తి, ఉపాధ్యా యులు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు డాక్టర్లు వి. రత్నాకర్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువల ద్వారానే తాగునీటి సరఫరా

సైడ్ కాలువలలో త్రాగునీటి మిషన్ భగీరథ పైప్ లైన్
ఏండ్లు గడుస్తున్న పట్టించుకోని అధికారులు
రోగాల బారిన పడుతున్న పాలంపేట గ్రామ ప్రజలు







వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుంది పాలంపేట గ్రామ ప్రజల పరిస్థితి. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయం ఉన్నప్పటికీ అభివృద్ధికి ఏమాత్రం నోచుకోవడం లేదు. ఏ వాడ వీధి చూసిన మురికి కాలువలు చెత్తాచెదారంతో నిండి ఉంటుంది. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అసంపూర్తిగా ఉంటుంది. గ్రామంలోని ప్రధాన రహదారి వెంట రెండు వైపులా మురికి కాలువలే దర్శనమిస్తాయి, అంతేకాకుండా అందులోనే మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా గ్రామ ప్రజలకు త్రాగునీరు సరఫరా అవుతుంది. సంవత్సరాల తరబడి అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయలతో నూతన పైపులను వేసామని చెబుతున్నప్పటికీ 30 సంవత్సరాల క్రితం వేసిన పాత పైప్ లైన్ ద్వారానే త్రాగునీరు సరఫరా అవుతుంది. అందులో అడుగడుగున లీకేజీలతో రోడ్ల వెంట మురికి కూపాలు బురద మయంగా మారి దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో గ్రామ ప్రజలు దోమల ఈగలతో రోగాల బారిన పడుతున్నారు. అధికారులు తూతూ మంత్రంగా, నామమాత్రంగా లీకేజీలు చేసినట్లు చూపించి బిల్లులు తీసుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అంతేకాకుండా పాలంపేట పాఠశాల ఆవరణలో రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంక్ సైతం లీకేజీలతో త్రాగునీరు వృధాగా పోతున్నాయి. పైప్ లైన్ లీకేజీ మురికి నీళ్లలో పైపులైన తో సహా నల్లాలు విప్పి వాల్వ్ సైతం మునిగిపోయాయి, అంటే పైప్ లైన్ వ్యవస్థ ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చొరవచూపి పైప్ లైన్ మరమ్మత్తులు లేదా నూతన పైపులై వేయకపోతే ఆందోళన చేపడతామని పాలంపేట గ్రామస్తులు తెలిపారు

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

భవిష్యత్ పోరాటాల నిర్మాణం కోసమే సి.ఐ.టి.యు
జిల్లా మహాసభ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి పిలుపు.



**గోవిందరావు పేట: ప్రభాతవార్త** ఐక్యత, పోరాటం నినాదం ఆవిర్భవించిన సి.ఐ.టి.యు. అనునిత్యం కార్మికుల సమస్యలపై పోరాటాలు చేస్తూ, కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం సి.ఐ.టి.యు. అని, భవిష్యత్ పోరాటాల నిర్మాణం కోసమే సి.ఐ.టి.యు. జిల్లా మాసభలను, తమ హక్కులు సాధించుకోవడానికి కార్మికులు ఐక్య పోరాటాలు నిర్వహించాలని, సీ.ఐ.టీ.యూ. రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి పిలుపునిచ్చారు. అలాగే సి. ఐ. టి. యు. ములుగు జిల్లా మూడవ మహాసభలు ఎండీ దావూద్, సమ్మక్క, నీలాదేవి అధ్యక్షతన జరిగినవి. అంతకు ముందు మేడారం రోడ్డు నుండి పీ. ఎస్. ఆర్. గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మహాసభల ప్రారంభ సూచకంగా జిల్లా అధ్యక్షుడు దావుద్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ మహా సభకు ముఖ్య అతిథిగా కాసు మాధవి హాజరై మాట్లాడుతూ, కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మికులు పోరాడి సాధించుకున్న,29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక హక్కులను సజీవ సమాధి చేసిందని అన్నారు . 8 గంటల కార్మిక ల శ్రమ కాలాన్ని 12 గంటలకు చేస్తూ, జి ఓ ఇచ్చారని చెప్పారు. 12 గంటల పని విధానం వలన కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే కుట్ర చేస్తూన్నారని అన్నారు. వీటికి వ్యతిరేకంగా కార్మికులను ఐక్య పోరాటాలకు సిద్ధం చేయడం కోసం కార్మికుల సమస్యల చర్చించడం కోసం భవిష్యత్ పోరాటాల నిర్మాణ కోసం సి.ఐ.టి.యు జిల్లా మహాసభ ఉపయోగపడుతుంది అని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ తదితర సామాజిక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండబోయిన రవి గౌడ్, బుర్ర శ్రీనివాస్ సందేశాలు ఇచ్చారు. జిల్లా నాయకులు కొప్పుల రఘుపతి, కట్ల నరసింహా చారి, సోమ మల్లారెడ్డి, చిట్టిబాబు, గరిగే ఐలయ్య,సద్దాం హుస్సేన్, సాయిబాబు, రాజు , శ్రావ్య మురళి, ఐదువందల మంది పైగా సిఐటియు కార్మికులు పాల్గొన్నారు.

## 163వ జాతీయ రహదారిపై లారీ బోల్తా

గోవిందరావుపేట ప్రభాతవార్త



పసర 163వ జాతీయ రహదారిపై సోమవారం రాత్రి 11 గంటల ముప్పై ఐదు నిమిషాలకు, రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన లారీ చత్తీస్గఢ్ నుంచి హైదరాబాద్ స్లిప్పర్స్ లోడుతో వెళ్తున్న లారీ రహదారి పై డివైడర్ను ఢీ కొట్టుకుంటూ, అదుపుతప్పి రహదారికి అడ్డంగా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ చిన్నపాటి గాయాలతో బయటపడ్డాడు. పి ఎస్ ఆర్ గార్డెన్ ప్రాంతంలో ఉన్న స్థానికులు పసర ఎస్. ఐ. కి చరవాణి ద్వారా విషయం తెలియజేయడంతో, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని లారీ రహదారికి అడ్డంగా పల్టీ కొట్టింది. దీంతో రోడ్డుపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది . అనంతరం ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తూ, క్రేన్ సహాయంతో ప్రమాదానికి గురైన వాహనాన్ని తెల్లారి జామున మూడు గంటల ప్రాంతంలో క్రేన్ సహాయంతో లారీని పి. ఎస్. ఆర్.గార్డెన్ ప్రాంతానికి పక్కకు తరలించారు. డ్రైవర్ నిద్ర మత్తు కారణంగానే ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

## మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

మంగపేట నవంబర్11, ప్రభాతవార్త.



మంత్రుల పర్యటనను విజయవంతం చేయలీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి కోరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు, ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం లోని వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర నిర్వహణ లో భాగంగా పలు అభివృద్ధి పనులను పరిశీలించుటకు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క నేడు రానున్న సందర్భంగా మంగపేట మండ్లల లోని జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్,మండల,గ్రామ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలి.

ఏటూరునాగారం వార్త

## భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని విజయవంతం చేయగలరు.

భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు జన్ను రవి



**ప్రభాతవార్త ఏటూరునాగారం నవంబర్ 11:** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ఆవరణలో మంగళవారం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా నాయకులు కర్నె రమేష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు జన్ను రవి హాజరై మాట్లాడుతూ ఈనెల 26న ములుగు జిల్లా కేంద్రంలో జరిగే భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .అనంతరం ఆయన మాట్లాడుతూ,భారత రాజ్యాంగం ప్రమాదం లో పడిందని, జస్టిస్ గావాయ్ పై దాడి, జై భీమ్ నినాదం పై అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలు, కేంద్రం మంత్రి లలిత్ సింగ్ పేద వర్గాలపై చేసిన వాక్యాలు క్రిస్టియన్ మైనార్టీలపై, ముస్లింలపై, దళితుల పై, మహిళల పై జరుగుతున్న దాడులన్నీ భారత రాజ్యాంగాన్ని తీసివేయడానికి చేస్తున్న సాంకేతాలుగా భావిస్తూ ,భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే అవసరం, పోరాటం రోజురోజుకు పెరుగుతున్నదున భారత రాజ్యాంగన్ని పరిరక్షించే అన్ని రకాల శక్తులు,వివిధ రాజకీయ పార్టీలు, బీసీ ,ఎస్సీ, ఎస్టీ,సంఘాలు, వామ పక్ష,ప్రజా సంఘాలు, మహాత్మా జ్యోతి రావుపూలే, డా. బి. ఆర్. అంబేద్కర్, కొమురం భీమ్ వారసులు, ఉద్యోగులు, విద్యార్థులు సకల జనులు ఈ ర్యాలీకి అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయగలరని అన్నారు.అనంతరం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఏటూరునాగారం మండల ఇంచార్జ్ గా దుర్గం లక్ష్మీ కాంత్ ను నియమించారు.ఈ కార్యక్రమానికి అతిదులుగా భారత రాజ్యాంగం పరిరక్షణ సమితి , జిల్లా నాయకులు అలవాలా రాజకుమార్, గుండాల రఘు, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివ, మాదిగ జాగృతి జిల్లా కార్యదర్శి వాసంపెల్లి సాంబశివరావు, అంబేద్కర్ సంఘం ములుగు డివిజన్ అధ్యక్షులు బాసారికాని హరికృష్ణ,మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి,ఆదివాసీ సంఘం నాయకులు తాటి నీలాద్రి, పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలి : తోట రమేష్

**మంగపేట నవంబర్11, ప్రభాతవార్త.** మంగపేట మండలంలో నిర్వహిస్తున్న రైతు సేవా సహకార సంఘం ద్వారా నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను చైర్మన్ తోట రమేష్ మంగళవారం ప్రారంభించారు. మంగపేట మండలం లోని తిమ్మంపేట, కొత్తపేట, బాలన్నగూడెం, కత్తిగూడెం, రాజుపేట, రామచంద్రునిపేట, వాగొడ్డుగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకుని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని ఆయన రైతులను కోరారు. .ఈ కార్యక్రమంలో సీఈఓ అల్లి గౌరమ్మ, సొసైటీ వైస్ చైర్మన్ కాడబోయిన నరేంద్ర గారుడైరెక్టర్లు కోడెం బాలకృష్ణ మరియు రైతులు పూజారి సురేందర్, ఆక దామోదర్, శానం నరేందర్,యాగ్గడి అర్జున్, చిల్లమరి శ్రీనివాస్, అయ్యోరు యన్నయ్య, దిడ్డి లక్ష్మీ నారాయణ, సున్నం ఆనందం, వెంగల బుచ్చిరెడ్డి,ముద్దం అశోక్ రెడ్డి. రానిమేకల గోవిందరావు, గుజ్జ నర్సిరెడ్డి వేములవాడ రఘు, ఆకుతోట వెంకన్న, మద్దేల బాబురావు, బట్ట చంటి, మహేష్ మరియు సెంటర్ ఇంచార్జి లు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఢిల్లీ పేలుడు ఘటన పర్యవసానంగా హనుమకొండలో భారీ తనిఖీలు

హనుమకొండ బస్టాండ్ లో హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు

*నవంబర్ 11, (ప్రభాతవార్త),*

హన్మకొండ టౌన్ :సోమవారం సాయంత్రం ఢిల్లీలో ఎర్రకోట వద్ద భారీ పేలుళ్ల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించింది. పర్యవసానంగా హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో నగరంలోని అనేక ప్రాంతాల్లో భారీ తనిఖీలు జరిగాయి. దానిలో భాగంగా హనుమకొండ బస్టాండ్ లో ప్రయాణికుల బ్యాగులు చెక్ చేసి పేలుడు పదార్థాలు ఏమైనా ఉన్నాయా అని తనిఖీ చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో ఎస్సై కిషోర్, ఎ.ఎస్.ఐ సర్వేశం లతోపాటు ఆర్టీసీ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్.ఎస్.ఐ సతీష్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్స్ బాసాని రవి, డి. ఎల్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను విస్మరించడం తగదు

*నవంబర్ 11, (ప్రభాతవార్త), హన్మకొండ టౌన్ :*



తెలంగాణ ప్రజల విముక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటానికి నడుం బిగించి సర్వం త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం యోధుల చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం సరైనది కాదని తక్షణమే ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) (యం సి పి ఐ యు) హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి హెచ్చరించారు. మంగళవారం యంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశకు నామకరణం చేయాలని, సూర్యాపేట జిల్లా బి.యన్.రెడ్డి జిల్లాగా మార్చాలని, ట్యాంక్ బండ్ పై బి.యన్.రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన ధర్నా ప్రచార కరపత్రాలను హనుమకొండ అంబేద్కర్ సెంటర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంసా రెడ్డి మాట్లాడుతూ ఆనాడు నైజాం రజాకార్ల చేతిలో బంది అయిన తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసి భూమి బుక్తి కై సాయుధ పోరాటానికి నాంది పలికి నాయకత్వం వహించిన పోరాటయోధుల చరిత్రను స్ఫూర్తి కలిగే విధంగా చరిత్ర పుటల్లో లిఖించి వారి ఆదర్శాలను త్యాగాలను పోరాట గాధలను గుర్తించుకునే విధంగా చేయాల్సిన పాలకులు చరిత్రను వక్రీకరించే చర్యలకు పూనుకోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, చీపురు ఒదయ్య, జిల్లా కమిటీ సభ్యులు కూతురు ఇంద్రారెడ్డి, పార్టీ సభ్యులు అన్నబోయిన ప్రేమలత, మట్టెడ మొగిలి, కునూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ వరంగల్ రీజియన్ ఎస్సీ ఎస్టీ లైసెన్ అధికారిగా ఎల్ రవీందర్

*నవంబర్ 11, (ప్రభాతవార్త), హన్మకొండ టౌన్*

:ఆర్ టి సి వరంగల్ రీజియన్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై అధ్యయనం చేసి సంస్థకు నివేదికలు పంపుతూ వారి సమస్యలను పరిష్కరించేందుకు వారధిగా పనిచేయుటకు లైసెన్ ఆఫీసర్గా అకౌంట్స్ ఆఫీసర్ లునావత్ రవీందర్ నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా లైసెన్ అధికారిగా నియమితులైన లూనావత్ రవీందర్ నాయక్ కి రీజనల్ మేనేజర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో శుభాకాంక్షలు తెలుపుతూ అభినందన సన్మాన సభ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజనల్ మేనేజర్ డి. విజయభాను పాల్గొని శాలువా బొకేలతో ఘనంగా సన్మానించారు. వారితో పాటు డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి మహేష్, పిఒ డి. సైదులు తోపాటు ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ అధ్యక్షులు గూడెల్లి



దేవేందర్, కార్యదర్శి కొత్త నాగయ్య, రీజినల్ చీఫ్ అడ్వైజర్ కొట్టె ఎల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ ఎస్ కుమార్, జోనల్ నాయకులు జె. సంపత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఈ ఆర్ ప్రసాద్, సీతారాం నాయక్, పరకాల డిపో అధ్యక్షులు ఎల్ గోవర్ధన్, వరంగల్ 1 డిపో అధ్యక్షులు రాజారపు మొగిలి, డిపో కార్యదర్శి డి. శ్రీనివాస్, మరియు రీజినల్ మేనేజర్ ఆఫీస్ సిబ్బంది పి ఒ ఆఫీస్ సిబ్బంది ఏవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా లైసెన్ అధికారిగా నియమితులైన లూనావత్ రవీందర్ మాట్లాడుతూ రీజియన్ లోని ఎస్సీ ఎస్టీ కార్మికుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఫార్మసీలో పీహెచ్‌డీ పట్టా పొందిన సుమతి

*హసన్ పర్తి, నవంబర్ 12,, (ప్రభాతవార్త).*



హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన మేకల సుమతి శ్రీ సత్యసాయి విశ్వవిద్యాలయం భోపాల్ నుంచి పి హెచ్ డి పట్టా పొందినట్లు సుమతి తండ్రి పోచయ్య తెలిపాడు. సుమతి ఎన్ హాండ్స్ మెంట్, ఎవల్యూషన్ అఫ్ డిష్ సొల్యూషన్ రేట్, బయో అవైలబిలిటీ ఆఫ్ క్లాస్2 డ్రగ్ బై యూజింగ్ సాలిడ్ డిస్పర్షన్ టెక్నిక్ అనే అంశం పైన పరిశోధన చేసినందుకు పీహెచ్ డి పట్టా ప్రధానం చేసినట్లు ఆయన తెలిపాడు. అతి నిరుపేద కుటుంబంలో జన్మించిన సుమతి ఎంతో పట్టుదలతో విద్యాభ్యాసాన్ని కొనసాగించినదని ఆమె పట్టుదలకు నిదర్శనమే ఈ పి హెచ్ డి పట్టా అని ఆమె తండ్రి ఆనందాన్ని వ్యక్తం చేశాడు. అదేవిధంగా ఫార్మసీలో పీహెచ్ డి సాధించిన సుమతిని కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# రవీందర్ కు ఘన సన్మానం

*పరకాల నవంబర్ 11 (ప్రభాత వార్త)*



ఆర్టీసీ లైసెన్ఆఫీసర్ గా రవీందర్ నియమితులైన సందర్భంగా పరకాల ఆర్టీసీ డిపో ఎస్సీ, ఎస్టీ ఈ డబ్ల్యూ సి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం పరకాల డిపో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో రీజినల్ కార్యాలయం లో పనిచేస్తున్న అకౌంటెంట్ ఆఫీసర్ ఇటీవల టీజీఎస్ ఆర్టీసీ ఎస్సీ ఎస్టీల అభ్యుదయానికి, సమస్యలు పరిష్కరించడంలో కార్పొరేషన్ నుండి ఎల్ రవీందర్ ని లైసెన్ ఆఫీసర్ గా నియమించారు. ఈ మేరకు పరకాల డిపో కార్యదర్శి ఈ.ఆర్ ప్రసాద్, డిపో అధ్యక్షుడు ఎల్ గోవర్ధన్ నాయక్ , వర్కింగ్ ప్రెసిడెంట్ ఒ రవీందర్ లు రవీందర్ ని శాలువాతో సత్కరించి పూల మొక్కను అందించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలు అభ్యుదయానికి రీజియన్ లైసెన్ ఆఫీసర్ గా నియమించే విషయంలో చొరవ తీసుకుని కృషి చేసినందుకు గాను ఆర్ఎం కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వరంగల్ రీజియన్ మేనేజర్ కార్మికుల అభ్యుదయానికి నూతన పథకాలను ఏర్పాటు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యాలయ సిబ్బంది, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భాను కిరణ్, మహేష్, పిఒ సైదులు, నాయకులు పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

*ప్రభాతవార్త సుబేదారి:*



మంగళ వారం రోజు మోలానా అబుల్ కలాం ఆజాద్ గారి 138వ జయంతి సందర్భంగా ములుగు రోడ్డు లోని తెలంగాణ అల్ప సంఖ్యకుల గురుకుల పాఠశాల(బాలుర) జాతీయ విద్య దినోత్సవం పరిష్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనా ..జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ .. ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి, మోలానా అబుల్ కలాం ఆజాద్. అతను అసలుపేరు మొహియుద్దీన్ అహ్మద్, అబుల్ కలాం అనేది బిరుదు, ఆజాద్ కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు. మోలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకడు. అతను ప్రఖ్యాత పండితుడు, కవి. మోలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావీణ్యుడు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖ మంత్రిగా పనిచేసాడు. 1912 లో మోలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. అల్ హిలాల్ మోర్లేమింటో సంస్కరణల ఫలితంగా రెండు వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణల తర్వాత హిందూ మతంముస్లిం వర్గాల మధ్య ఐక్యత కుదుర్చటంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది. 'అల్ హిలాల్' అతివాద భావనల ఒక విప్లవాత్మక ధ్వనిగా మారింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిన్ని లక్ష్మణ్, మైనారిటీ స్కూల్ ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, కోఆర్డినేటర్ శ్రావణ్, ఫిజికల్ డైరెక్టర్ ఉస్మాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 13న జరిగే బీసీల ధర్మ పోరాట దీక్ష ను విజయవంతం చెయ్యండి

*ప్రభాతవార్తసుబేదారి:*



బీసీలకు విద్య, ఉద్యగ, స్థానిక సంస్థ ఎన్నికల్లో 42!! రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నేల 13న, హన్మకొండ ఏకాశిలా పార్క్ ముందు ఒక్క రోజు బీసీల ధర్మ పోరాట దీక్ష వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. 13న జరిగే బీసీల ధర్మ పోరాట దీక్ష కు బీసీ సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ మేధావులు, బీసీ ఉద్యోగస్తులు, ప్రజా సంఘాల నాయకులు, బీసీ మహిళలు, బీసీ యువత, బీసీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ ధర్మ పోరాట దీక్ష ను విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు.

# ఘనంగా మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

*ప్రభాత వార్తా సుబేదారి:*

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జాతీయ విద్యా దినోత్సవం, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి రోజైన నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రి అయిన మోలానా అబుల్ కలామ్ దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె.ఏ. గౌస్ హైదర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి

## పాలిటెక్నిక్ జెఏసీ చైర్మన్ మేకల అక్షయ్ కుమార్

వరంగల్ సిటీ నవంబర్ 11 ప్రభాతవార్త

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్, శాఖాధిపతి, ఆఫీస్ సూపరిండెంట్స్, హాస్టల్ మేనేజర్స్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భర్తీ చేయాలనీ వరంగల్ పాలిటెక్నిక్ జెఏసీ చైర్మన్ మేకల అక్షయ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం కళాశాల ప్రాంగణంలో పత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఖాళీగా ఉన్న



పోస్టుల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు అదనపు భాధ్యతలతో తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. మరోవైపు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయా సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండక పోవడం విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల, ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా ఖాళీగా ఉన్న ఆయా పోస్టుల భర్తీకి సంబంధిత సాంకేతిక విద్యాశాఖ ఉన్నత అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి ఖాళీ పోస్టుల భర్తీకి కృషి చేయాలని సూచించారు. పాలిటెక్నిక్ విద్యార్థి జెఏసి నాయకులు దొడ్డిపల్లి కుమార్, పూదరి శ్రీకాంత్ పటేల్, బానోత్ వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల వంచనగిరిలో ఘనంగా జరిగిన జాతీయ విద్యా దినోత్సవం

గీసుకొండ నవంబర్ 11 ప్రభాతవార్త.



మోలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని "వంచనగిరి ఆదర్శ పాఠశాలలో అధ్యాపక బృందం,విద్యార్థులు జాతీయ విద్యా దినోత్సవాన్ని" ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ఈరోజు నవంబర్ 11 మోలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు.ఈరోజును మ్నన జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఎందుకనగా మోలానా భారత స్వాతంత్ర్య సమరయోధుడు. దేశ స్వాతంత్రం కోసం పలుమార్లు జైలుకు వెళ్లిన త్యాగశీలి.అదే కాకుండా స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాల కాలం బాధ్యతలు చేపట్టి విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చిన ఒక మేధావి. అందువల్ల వారికి ఘన నివాళులు అర్పించాల్సిన అవసరము ఉంది. వీరి అసలు పేరు "మొహియుద్దీన్ అహ్మద్" ఖిఅబుల్ కలాం ఖిఅనేది "బిరుదు" ఆజాద్ అనేది అతని యొక్క "కలం" పేరు. మోలానా అబుల్ కలాం ప్రఖ్యాత కవి,పండితుడు, గొప్ప రచయిత, బహు భాషా కోవిదుడు.వీరు 1947 నుండి 58 వరకు 11 సంవత్సరాల కాలం భారత విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగంలో అనేక ఆధునిక మార్పులు రూపొందించిన బహు ప్రజ్ఞాశాలి. అందువల్ల వీరి యొక్క జన్మదినాన్ని పురస్కరించుకొని అతని పుట్టినరోజు అయిన నవంబర్ 11న ఈ జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. భారత ప్రభుత్వం ఈ రోజును జాతీయ విద్యా దినోత్సవంగా 2008 సంవత్సరములో ప్రకటించింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం నవంబర్ 11 న ఈ ఉత్సవాన్ని జరుపుకుంటున్నాం. అని విద్యార్థులకు మోలానా ఔన్నత్యాన్ని వివరించారు. ఈ జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకు రాలు "సునీత " ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ జాతర దుకాణాల బహిరంగ వేలం

భీమదేవరపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త:

తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన కొత్తకొండ జాతర దుకాణాల బహిరంగ వేలం నిర్వహించారు. మంగళవారం రోజున వరంగల్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన జరిగే కొత్తకొండ2026 జాతర సందర్భంగా నిర్వహించిన బహిరంగ వేలంలో కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు 12,33,000 రూపాయలకు గుమ్మడికాయలు కూర మీసాలు అమ్ముకునే హక్కు 10,01,000 రూపాయలకు కేశెట్టి వంశీకృష్ణ, కొబ్బరి ముక్కల సేకరణ హక్కు 3,50,000 రూపాయలకు మణిదీప్, తలనీలాలు సేకరించుకునే హక్కు 17,000 రూపాయలకు కొమురయ్య, వాహనాల పార్కింగ్ నడుపుకునే హక్కు 61,000 రూపాయలకు జోడు ముంతల రమేష్, బియ్యం బట్టలు చీరలు సేకరించుకునే హక్కు 4,72,000 రూపాయలకు పరుశురాం గౌడ్, పుట్నాలు పేలాలు సేకరించుకునే హక్కు 16500 రూపాయలకు ఎర్రం శెట్టి ఉపేందర్ రంగులు, సున్నాలు, 126000 రూపాయలకు కోయడం మహేష్, లైటింగ్ 110,000 రూపాయలకు అరవింద, టెంట్ సామాగ్రి 1,19,000 రూపాయలకు ఓ రాజేందర్ గౌడ్ బహిరంగ వేలం దక్కించుకున్నారు. గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం ఆరు లక్షల ఆదాయం బహిరంగ వేలంలో అధికంగా వచ్చిందని దేవాలయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు పిడిశెట్టి కనకయ్య మారిశెట్టి పోవాలని కంకర సమ్మయ్య కంకల సమానంగా పూజ రవీందర్ గాజుల సతీష్ కుక్కర్ కుండ రాజు యాట పోలు శ్రీనివాస్ బుర్ర సమ్మయ్య చెంగల కొమరయ్య గుగులోతు లక్ష్మణ్ నాయక్ ఉన్న సమ్మయ్య ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య ముఖ్య అర్చకులు రాంబాబు శ్రీకాంత్ అర్చకులు సందీప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






# పేద విద్యార్థులకు అండగా గంట రవికుమార్ ఫౌండేషన్

## టెన్త్ విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లింపు

వరంగల్ సిటీ నవంబర్ 11 ప్రభాతవార్త



పదో తరగతి చదివే పేద విద్యార్థులకు జి.ఆర్.కె ఫౌండేషన్ ద్వారా పరీక్ష ఫీజు చెల్లించారు. ఈ మేరకు వరంగల్‌లోని శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో చదివే 60 మంది టెన్త్‌క్లాస్ విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లిస్తూ ఫౌండేషన్ నుంచి చెక్కును అందించారు. ఈ సందర్భంగా జి ఆర్ కె ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ తమవంతు సాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. చదవుకు పేదరికం అడ్డుకారాదని, నిరుపేద విద్యార్థులకు అండగా తనవంతు సహకారం చేస్తానని తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ నుండి 8, 9, 10వ తరగతులు చదివే పేద, ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత ట్యూషన్ కి శ్రీకారం చుట్టారని జి ఆర్ కే ఫౌండేషన్ సభ్యులు వెల్లడించారు. ఫౌండేషన్ సభ్యులు మహమ్మద్ రఫీ, కందుకూరి విజయ్ కుమార్, సామల శ్రీనివాస్, పాలకుర్తి విక్రమ్ గౌడ్, కాళీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కరపత్రవిష్కరణ

భీమదేవరపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త:



రాజ్యాంగ హక్కుల రక్షణ సాధనకై చలో ఢిల్లీ కర పత్రాన్ని అనుమకొండ జిల్లా ఇన్చార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు ఆవిష్కరించారు. మంగళవారం రోజున ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా వర్కింగ్ నుండి అధ్యక్షులు జోడు గుంతల వెంకటస్వామి ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కరపత్రంవారు ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ఈనెల 26న రాజ్యాంగ హక్కుల రక్షణ సాధనకై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శాస్త్రీయమైన లెక్కలేకుండా చేసిన ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో 29 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పునః సమీక్షి ంచాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు చట్టం తీసుకురావాలని ఎస్సి రిజర్వేషన్ శాతం 15!! కు పెంచాలని దళితులపై దాడులను అరికట్టే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట్ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ జాల శ్రీనివాస్ సిద్ధమల్ల రాజమోళి చిట్కూరి రామచంద్రం ముజ్జికసంపత్. సిద్ధమల్ల అశోక్ మంచాల తిరుపతి సదయ్య సిద్ధమల్ల రమేష్ తంబుల మహేందర్ చి టుకూరి అనిల్ అభిలాష్ గుర్రపు శ్రీకాంత్ సుతారి రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# బయో కంపోస్ట్ ప్లాంట్ ను అందుబాటులోకి

## నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి..

వరంగల్ సిటీ నవంబర్ 11 ప్రభాతవార్త

బయో కంపోస్ట్ ప్లాంట్ ను అందుబాటులోకి తీసుకురావాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ పరిధి పోతన నగర్ సెకండరి ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సమర్థ నిర్వహణకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్లో అన్ని కంటైనర్లు సమర్థవంతంగా పనిచేసేలా చూడాలన్నారు. మరమ్మతులకు గురైన కంటైనర్లను కాంట్రాక్టర్ల ద్వారా రిపేరింగ్ లు



చేయించేలా చూడాలని, చెత్తను తరలించిన తర్వాత ట్రాన్స్ ఫర్ స్టేషన్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఇదే ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న వాటర్ షెడ్డును పరిశీలించి అట్టి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి వాహనాలు శుభ్రం చేసుకోవడానికి వీలుగా ర్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. చెత్త సేకరణ, వాహనాల తరలింపు, విధులు ముగిసిన వెంటనే వాహనాలను శుభ్రపరుచేలా చూడాలని తెలిపారు. విండ్రో కంపోస్ట్ ఏర్పాటు చేసిన షెడ్డును పరిశీలించి బయో కంపోస్ట్ ప్లాంటును త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం.హెచ్.ఓ డా.రాజేష్ ఈ ఈ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించి వారి లక్ష్యాలను చేరువకావడంలో వారి మానసిక స్థితిని మెరుగుపరుస్తాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే స్టేషన్‌ఘనపూర్, కరుణాపురం బాలుర కళాశాలలో నిర్వహించిన గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025 ఆరంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరంగాలలో ముందుండాలని ఆటలు, క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించి వారి లక్ష్యాలను చేరువకావడంలో వారి మానసిక స్థితిని మెరుగుపరుస్తాయని తెలిపారు. విద్యార్థులందరూ ప్రస్తుత సమాజంలో ఏఐ సాంకేతికత ఉపయోగం పెరుగుతున్నందున అందరూ ఆ దిశగా అడుగులు వేయాలని పేర్కొన్నారు. అంతర్జాతీయ క్రీడాకారుల జీవిత సత్యాలను వీక్షించి వారి నుంచి ప్రేరణ పొందేలా చూడాలని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్‌కి సూచించారు. ఈ మూడు రోజులు విద్యార్థులకు అన్ని వసతులు సదుపాయాలు కల్పిస్తూ వారిని క్షేమంగా ఆటలలో పాల్గొనేలా చూడాలని కళాశాల ప్రిన్సిపల్, స్టాప్‌కి సూచించారు. మూడు రోజులపాటు జరగనున్నా ఈ ఆటల పోటీలలో ప్రతి పాఠశాల కళాశాల నుంచి 35 మంది పాల్గొననున్నారని, ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల మహాత్మ జ్యోతిబాపూలే ప్రాంతీయ సమన్వయకర్త రాజ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య, ప్రిన్సిపాల్ పిఈటిస్, ఉమ్మడి వరంగల్ మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఐటీయు జిల్లా కోశాధికారిగా అన్నబోయిన రాజు

**బచ్చన్నపేట, నవంబరు 11 ప్రభాతవార్త :**



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) జనగామ జిల్లా నాలుగవ మహాసభలు ఈనెల 7న జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ మహాసభలలో సిఐటియు జిల్లా కోశాధికారిగా అన్న బోయిన రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజు మంగళవారం మాట్లాడుతూ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ఉద్యమాలు నిర్వహిస్తున్న సందర్భంగా తనపై నమ్మకాన్ని ఉంచి నాకు ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బచ్చన్నపేట మండలంలో అసంఘటిత రంగ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారంకోసం నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తానని వారు అన్నారు.

## అబుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

**జనగామ టౌన్, నవంబరు 11 ప్రభాతవార్త :**




భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. జిల్లాకేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో మైనార్టీ సంక్షేమ దినోత్సవం దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ పి.అనిల్‌బాబు అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అబుల్ కలాం సూచించిన సమ్మిళిత విద్యసమాజంలో అందరికీ అందాలని ఆయన ఆకాంక్షించారు. మైనార్టీలు తమ సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకోవడంకోసం విద్యా ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. అక్షరాస్యతశాతం పెరిగినప్పుడే సమాజంలో అసమానతలు తగ్గుతాయని ఆ దిశగా ప్రతీఒక్కరు అబుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని ఆయన సూచించిన మార్గంలో ప్రయాణించాలని కోరారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డాక్టర్ కుమార్ బి.విక్రమ్ కుమార్, కళాశాల అధ్యాపకులు, మైనారిటీ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఆట పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## తాటిచెట్టుపైనుంచి పడి గీతకార్మికుడికి తీవ్రగాయాలు

**బచ్చన్నపేట, నవంబరు 11 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోటిగంటి ఎల్లయ్య ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి కింద కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. రోజువారి వృత్తిలోభాగంగా ఎల్లయ్య తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు ఎల్లయ్య కిందపడడంతో ఎడమకాలు మోకాలువిరిగి తలకు బలమైన గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఎల్లయ్య చికిత్సనిమిత్తం వెంటనే జనగామ ఏరియా హాస్పిటల్‌కి 108 అంబులెన్స్‌లో తరలించారు.



## రైతుల వ్యవసాయ క్షేత్రప్రదర్శన

**తరిగొప్పుల, నవంబరు 11 ప్రభాతవార్త :**




తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతుకు నేస్తం అనే నినాదంతో తరిగొప్పుల మండలంలోని పోతారం గ్రామంలో నూతన వంగడాల విత్తనోత్పత్తి చేస్తున్న రైతుల పొలాల్లో మంగళవారం శాస్త్రవేత్తలు జిల్లా క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ బి.మాధవి మాట్లాడుతూ రైతులు ప్రైవేట్ కంపెనీల మాయలోపడి అధిక ధరకు నకిలీ విత్తనాలను కొనకుండా నాణ్యమైన విత్తనాన్ని తామే పండించుకోవచ్చని తెలిపారు. అనంతరం రైతులు స్వయంగా పండించిన నూతన వంగడాల వరివిత్తన ఉత్పత్తి చేసిన క్షేత్రాలను సందర్శించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.విశ్వతేజ, డా. శ్రవణ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి మనోహిత్, ఏఈవో రేష్మ, రైతులు పాల్గొన్నారు.

## అంకన్నగూడెంకు రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**-జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్**

**బయ్యారం, నవంబర్11, ప్రభాతవార్త:**



గంధంపల్లి, కొత్తపేట-ఇల్లందు ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి అంకన్నగూడెం రోడ్డు మంజూరు చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ వినతిపత్రం అందజేశారు. అంకన్నగూడెం రోడ్డులో సుమారుగా వందమంది రైతులు ప్రతి రోజు ఈ ప్రాంతం నుండి వ్యవసాయ పనులకు వెలుతూ ఉంటారని రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అంతేగాకుండా ఈ రోడ్డు ద్వారా అంకన్నగూడెం ప్రజలకు రవాణా సౌకర్యం కలుగుతుందని దీనిని మంజూరు చేయాలని రైతులు, నాయకులు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కనకయ్య త్వరలోనే మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. సీతారాంరెడ్డి, పుల్లూరి బాలరాజు, సతీష్, పెనుగొండ పుల్లయ్య, పాతూరు శ్రీను, పెనుగొండ రమణయ్య, కొలిపాక రవి, బానోత్ రాజు, బోడ సాయి, విజయ్, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు

**చిట్యాల, నవంబర్ 11 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో స్వతంత్ర సమరయోధుడు , భారత ప్రభుత్వ మాజీ విద్యా శాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రమేష్ మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైస్ ప్రిన్సిపల్ రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రాజు, శివ, ధనలక్ష్మి ్మ, సమీరా, జోష్ణ, ఆయేషా, దివ్య, శ్రీలత, ఎండి కలీం పాషా, రామస్వామి, భాస్కర్, పుట్టరాజు, అశోక్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆజాద్ జయంతి వేడుకలు

**బయ్యారం, నవంబర్11, ప్రభాతవార్త:**

లయన్స్‌క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో తొలి విద్యాశాఖ మంత్రి, విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం బయ్యారం మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి లయన్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వీరన్న, ఎంపిడిఓ దీపిక, ఎస్సై తిరుపతి, ఎంఈవో తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని నలభైమంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమాండ్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి ఎంసిపిఐ(యు) ఐక్యత సమావేశాలు

**నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త**

నేడు, రేపు జైపూర్లో ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సమావేశాలు జరుగుతున్నట్లు ఎంసిపిఐ(యు) పొలీట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తెలిపారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం గోనె కుమారస్వామి అధ్యక్షతన ఓంకార్ భవన్లో నిర్వహించారు. తొలుత గుండె పోటుతో మరణించిన కవి రచయిత కళాకారుడు అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల, డిల్లీ ఎర్ర కోట వద్ద జరిగిన కుట్ర పూరిత కారు పేల్చి వేతలో మరణించిన 9 మంది పౌరులకు తుపాను లో, బస్సు ప్రమాదంలో ఇతర వైపరీత్యాల లో మరణించిన వారందరికీ సమావేశం 2 నిమిషాలు మోనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసమావేశంలో యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాలలో ఉన్న యంసిపిఐ(యు) పార్టీ నాయకత్వం లో 2018 లో కొన్ని నిర్మాణ భిన్నాభిప్రాయాలు ఉండి ఎడబాటుగా ఉన్న అందరితో గత మే నెల నుంచి చర్చలు జరిపి సెప్టెంబర్, అక్టోబర్ నెలలో తెలంగాణ నుంచి ప్రారంభం అన్ని రాష్ట్రాల్లో సంయుక్త సమావేశంలు రాష్ట్ర స్థాయి పూర్తి చేసుకుని ఈ నవంబర్ 12,13 తేదీలలో




రాజస్థాన్ జైపూర్ లో యూనిట్ పోలిట్బ్యూరో సమావేశం జరుగుతున్నట్లు ఈసమావేశంలో యూనిటి నిర్ణయం జరుగుతుందని అన్నారు. ఈ ఐక్యత దేశంలో పార్టీ ఇప్పటికే ఇతర కమ్యూనిస్టు పార్టీ లతో జరుపుతున్న ఐక్యతకు మరింత ఊతం ఇస్తుంది అని తద్వారా యంసిపిఐ(యు) దేశంలో బలమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం చేస్తున్న కృషి విజయవంతం అవుతుందని అన్నారు. ఈ రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం యంసిపిఐ(యు) ఆర్ యం పి ఐ ల ఐక్యత కోసం ఏర్పడ్డ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ నిర్ణయం లో బాగంగా రెండు పార్టీల రైతు సంఘాల ఐక్యత కోసం కార్యక్రమం చర్చించి దేశం ఒకే రైతు సంఘం నిర్మాణం కోసం అఖిల భారత రైతు ఐక్య సమావేశం డిసెంబర్ 9,10 తేదీలలో వరంగల్ జిల్లా గిర్నిబావిలో నిర్వహించాలని ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి రైతాంగ సెమీనార్ నిర్వహించాలని, దేశం లో జాతీయ స్థాయిలో ఒకే యువజన సంఘం నిర్మాణం కోసం డిసెంబర్ 20,21 తేదీలలో జాతీయ ఐక్య యువజన సమావేశం పంజాబ్ జలంధర్ నిర్వహించాలని, నవంబర్ 19, తేదీన రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ల ఆద్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద అమరజీవి బియన్ స్మారక చిహ్నాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని శ్రీ రాం సాగర్ 2వ దశకు వారి పేరు పెట్టాలని జరుగుతున్న రాష్ట్ర స్థాయి ధర్నాకు పెద్ద ఎత్తున సమీకరణ చేయాలని, నవంబర్ 26వ తేదీన కిసాన్ సంయుక్త మోర్చా జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు సమావేశంలో తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సమావేశం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, పెద్దారపు రమేష్, వస్కుల మట్టయ్య, వరికుప్పల వెంకన్న పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు పంపిణి

**నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త**

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన వీరమల్ల సాయికుమార్ అనారోగ్యానికి గురై ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. అందుకు గాను ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం పథకం ద్వారా సహాయం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో రూ. 1లక్ష మంజూరు అయ్యింది. కాగా ఎమ్మెల్యే ఆదేశాల మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ



గ్రామశాఖ ఆధ్వర్యంలో బాధితులు సాయి కుమార్, మొగిలికి రూ. 1 లక్ష విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషబోయిన పాపయ్య, మాజీ సర్పంచ్ భాషబోయిన రవి, మాజీ ఉప సర్పంచ్ భాషబోయిన శ్రీను, నాయకులు ఏడెళ్ళి రాజిరెడ్డి, పెద్ది మైపాల్ రెడ్డి, భూషబోయిన కోటి, సల్పాల శ్రీను, ఎగ్గె రమేష్, భాషబోయిన రాజాలు, సింగబోయిన రాజు, పాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా, ఎం ఎం కె రహీముద్దీన్, ఎస్ కమలాకర్ ప్రముఖ ఆహ్వానిత వక్తలుగా పాల్గొనగా, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బైరి సత్యనారాయణ సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ భారతదేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 11వ తేదీ! నజరుపుకుంటామని, స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న గ్రహీత అయిన మోలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామని విద్యార్థులు వక్తలు ఇచ్చిన సమాచారాన్ని ఆసక్తితో గమనించి స్ఫూర్తి పొందాలని తెలియజేశారు. ఆహ్వానిత వక్త ఇంగ్లీష్ విభాగ అధిపతి ఎంఎంకె రహీముద్దీన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం ఏర్పడిన మొదటి ప్రభుత్వంలో సుదీర్ఘంగా 11



సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసి దేశంలో విద్యా సంస్కరణలకు విశిష్టమైన కృషిచేసి, దేశంలో సమగ్ర విద్యా విధాన రూపకల్పనకు పునాదులు వేశారు. బ్రిటిష్ పాలనలో తీవ్ర నిరక్ష్యాన్లికి గురైన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, సంగీతం, సాహిత్యాల వికాసానికి చేయూతనిచ్చారు. ఇక దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత. 1948లో ప్రాథమిక, ఉన్నత విద్యకు, 1952లో సెకండరీ విద్యకు ప్రత్యేక కమిషన్లు ఏర్పాటు చేశారని తెలిపారు. మరొక ఆహ్వానిత వక్త రాజనీతి శాస్త్ర ఉపన్యాసకుడు ఎస్ కమలాకర్ మాట్లాడుతూ ఆజాద్ యొక్క దూరదృష్టి సేవలు భారత విద్యా వ్యవస్థకు బలమైన పునాదులు వేశాయని ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్య ఆవశ్యకతను ఆయన బలంగా నొక్కిచెప్పారన్నారు. విద్య అనేది కేవలం అక్షరాలు నేర్పడం కాదని, విద్యార్థులను విమర్శనాత్మక ఆలోచనాపరులుగా, సృజనాత్మక పౌరులుగా సమస్యలను పరిష్కరించే వ్యక్తులుగా తీర్చిదిద్దాలని ఆయన భావించాలన్నారు. గాంధీ నెహ్రూ నుండి బిరుదు లను పొందారని పేర్కొన్నారు. కామర్స్ విభాగాధిపతి డా ఏం. సోమయ్య మాట్లాడుతూ అజాద్ విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన తొలి ఐదేళ్ల కాలంలోనే యూజీసీ, ఏఐసిటీఈ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో పాటు ఖరగ్పూర్లో సాంకేతిక విద్యాసంస్థను ఏర్పాటు చేశారు. వీటితోపాటు సంగీత, సాహిత్య, లలితకళల సర్వతోముఖాభివృద్ధికి అకాడమీలను ఏర్పాటు చేశారు. స్వయం ప్రతిపత్తి సంస్థలైన భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి, సంగీత నాటక అకాడమీ, సాహిత్య అకాడమీలను ఆయన స్థాపించారని వాటి ఫలాలే నేడు మనం చూస్తున్న ఈ విద్యా వ్యవస్థ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## భారత రాజ్యాంగ ఆమోద అమలు దినోత్సవ ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త**



ఈనెల 26 నుండి జనవరి 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే భారత రాజ్యాంగ ఆమోద అమలు దినోత్సవ ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బహుజన్ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 26 నుండి జనవరి 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే భారత రాజ్యాంగ ఆమోద అమలు దినోత్సవ ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిస్తూ రాబోయే రోజుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గ్రామ గ్రామాన బహుజన్ రాజ్యాధికార పార్టీని నిర్మాణం చేస్తూ బహుజన వర్గాల ప్రజలకు బహుజన రాజకీయ సిద్ధాంతాలను అందిస్తూ రాబోయే రోజుల్లో బహుజన రాజ్యస్థాపనే లక్ష ్యంగా బహుజన ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ రాజ్యాధికార పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం సీనియర్ నాయకులు శ్రీరాముల పైడి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వ రాపు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల రవి, సాంబయ్యబహుజన్ రాజ్యాధికార పార్టీ ( బి ఆర్ పి ) ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు గునిగంటి రమేష్, ఎండి సహిత. కొండి రాజు, మంచాల వెంకటేశ్వర్లు, బుర్రి సాంబలక్ష్మి ్మ పాల్గొన్నారు.

## చలి తీవ్రత పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**నల్లబెల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త**

గత వారం రోజుల నుండి రోజురోజుకు ఉష్ణోగ్రతను తగ్గి చలి తీవ్రత పెరగడంతో విద్యార్థులు చలి తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచించారు. మండలంలోని నాగరాజు పల్లె శివారు పంతులు పల్లె ప్రాథమిక పాఠశాలలో ఆర్.బి.ఎస్.కె కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్యాధికారులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి తగు మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు వి భవిత, డి స్వర్ణలతలు మాట్లాడుతూ. పరిసరాల పట్ల పరిశుభ్రత ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత శుభ్రతను పాటించాలన్నారు. ఆరోగ్యానికి అనుసంధానం అయినటువంటి శరీర వ్యాయామం కోసం తరచూ క్రీడలలో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. చలి తీవ్రత పెరుగుతున్న దృశ్య విద్యార్థులు మాస్క్ తో పాటు తల కుల్లాను ధరించి పాఠశాలలకు రావాలని పేర్కొన్నారు. జలుబు దగ్గు జ్వరము లాంటి సమస్యలు ఏర్పడిన వెంటనే వైద్యులను సంప్రదించి తగు చికిత్స చేయించుకోవాలని తెలిపారు. బాల్యం నుండే పోషకాహారం పట్ల అవగాహన కలిగి ఉండి తరచూ పోషక ఆహారానికి సంబంధించిన పదార్థాలను భుజించాలని విద్యార్థులకు తెలియజేశారు.. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి. రామ్మూర్తి. ఉపాధ్యాయ సిబ్బంది వైద్య సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మిల్లర్ల యజమానుల, సీసీఐ అధికారులపై మండిపడుతున్న జాతీయ పార్టీలు

**పత్తి రైతులను మోసం చేయడంపై మండిపాటు**

**కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన మార్కెట్ చైర్ పర్సన్**

**పత్తి కోతలపై నిలదీత**

**నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇండస్ట్రీలో యజమానులు**

**చిట్యాల, నవంబర్ 11 ప్రభాతవార్త :**

పత్తి రైతుల కు జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని జాతీయ పార్టీలైన బిజెపి, సిపిఐ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. కో తల కోసం ఇండస్ట్రీలో యజమానులు, సీసీఐ అధికారులు టై అప్ అయి పత్తి విక్రయాలలో కోతలు విధిస్తూ మోసాలకు పాల్పడుతున్నారనే శీర్షికన మంగళవారం ప్రభాతవార్త ప్రత్యేక కథనం వెలువరించిన విషయం తెలిసిందే, కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న ఘరానా మోసాన్ని తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పత్తి రైతుల సంఘం జిల్లా కో కన్వీనర్ చింతల రజనీకాంత్ లు మండిపడుతున్నారు. ఈ మేరకు మంగళవారం వారు మండల కేంద్రంలోని శ్రీ మురుగన్ కాటన్ ఇండస్ట్రీ, ఆంజనేయ కాటన్ ఇండస్ట్రీ లలో కొనసాగుతున్న సీసీఐ కేంద్రాలను వారు ప్రత్యేకంగా సందర్శించి, రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక



రైతాంగం తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. మిల్లర్లు, సీసీఐ అధికారుల అత్యాశల నేపథ్యంలో ప్రభుత్వాలకు చెడ్డ పేరు వస్తుందని మండిపడ్డారు. సీసీఐ అధికారులు, ఇండస్ట్రీ ల యాజమాన్యాలు కుమ్మక్కై పత్తి విక్రయాలలో కోతలు విధించి సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. కొనబోతే కొరవి, అమ్మబోతే అడవి అన్న చందంగా రైతుల పరిస్థితి మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరుసగా ఏర్పడ్డ అల్పపీడన తుఫానులు, భారీ వర్షాలకు పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఈ నేపథ్యంలో అడపాదడపా వచ్చిన స్వల్ప దిగుబడులను విక్రయించేందుకు రైతన్నలు కొనుగోలు కేంద్రాలకు వెళితే అనేక కొర్రీలు పెట్టి తీవ్ర నష్టాల్లోకి నెడుతున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా ప్రభాతవార్త కథనానికి స్పందించిన మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, కార్యదర్శి షరీఫ్ లు కొనుగోలు కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేపట్టారు. మిల్లర్లు, సిసిఐ అధికారులు అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తుండగా, కొనుగోలు కేంద్రాలలో రైతులను ఇబ్బందులకు గురి చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా పద్ధతులు మార్చుకొని పత్తి ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.



ఇదిలా ఉండగా కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అక్రమ వ్యాపారాలపై బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అక్రమాలు ఇలాగే కొనసాగితే రైతులతో కలిసి మిల్లర్ల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పత్తి విక్రయించిన రైతులకు 72 గంటల్లో చెల్లింపులు చేపడతామని ప్రభుత్వం హామీలు ఇచ్చినప్పటికీ అమలు కావడంలేదని ఆరోపించారు. పత్తి ఉత్పత్తులను విక్రయించి పది రోజులు గడిచినప్పటికీ రైతుల ఖాతాల్లోకి డబ్బులు విడుదల కావడం లేదని ఆయన ఆరోపించారు. సకాలంలో రైతులకు డబ్బులు చెల్లించి, కష్టకాలంలో ఉన్న రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన పత్తి ఉత్పత్తులను ఏ లాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని అల్లం రవీందర్ డిమాండ్ చేశారు.

# ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలి

**గార్ల, నవంబర్11, ప్రభాతవార్త:**

సుప్రింకోర్టు జడ్జి సిజె గవాయిపై ఇటీవల జరిగిన దాడిని ఖండిస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు దూడపంగు శ్రీనివాసరావుమాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం సంబందిత కరపత్రాన్ని ఆవిష్కరించారు. మండలంలోని దళితులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరుగు రవి, పుల్లూరు వెంకటేశ్వర్లు, లాలు, సాయి, వేణు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోపణలు, ప్రత్యారోపణలతో బజారునపడ్డ ఐకెపి కార్యాలయం

**కార్యాలయ సమస్యల పరిష్కారంలో జిల్లా అధికారుల విఫలం**

**నీరు గారి పోతున్న మంత్రి సీతక్క ఆశయం**

**చిట్యాల, నవంబర్ 11 ప్రభాతవార్త :**

అధికారుల, వివో ఏల మధ్య తలెత్తిన వివాదం ఐకెపి కార్యాలయాన్ని రోడ్డున పడేశాయి. ఆరోపణలు, ప్రత్యారోపణలతో కుస్తీలు పడుతూ కార్యాలయ పరువును బజార్ కు ఈడ్చారని స్థానిక మహిళా సంఘాల సభ్యులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. మహిళా సాధికారత, ఆర్థిక అక్షరాస్యత, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే మంత్రి సీతక్క లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆమె లక్ష్యాన్ని కార్యాలయ సీసీలు, వివో ఏలు నీరుగారిస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. అయితే వీరి మధ్య తలెత్తిన



వివాదాలు పూర్తిగా శాఖా పరమైన వివాదాలా..! వ్యక్తిగత వివాదాలా ...? ఆధిపత్య వివాదమా అనే కోణంలో మహిళా సంఘాల సభ్యులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ గత నెల రోజులుగా మండల కేంద్రంలోని మహాలక్ష్మి మండల సామాఖ్య గొడవలు జరగడం విమర్శలకు తావిస్తోంది. ఇరు వర్గాలకు సంబంధించిన వారు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, డి ఆర్ డి ఏ అధికారులకు ఫిర్యాదులు చేశారు. జిల్లా కార్యాలయ అధికారులపై సైతం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. వివాదాలకు జిల్లా అధికారులు ఆజ్యం పోస్తున్నారని మండల ప్రజలు మండి పడుతున్నారు. వివాదా న్ని పరిష్కరించకుండా జిల్లా అధికారులు ఫిర్యాదు లను స్వీకరిస్తూనే ఉన్నారని ఆరోపణలు గుప్పిస్తున్నారు. సీసీలు, 36 మంది వివో ఏల మధ్య తలెత్తిన వివాదాలపై పూర్తిగా విచారణ జరిపి, మూలాలను అన్వేషించి వారి మధ్య సయోధ్య కుదుర్చాలని మహిళా సంఘాలు కోరుచున్నాయి. వివాదాలు చిన్నవైన, పెద్దవైన డి ఆర్ డి ఏ అధికారులు రంగ ప్రవేశం చేసి ఈ వివాదానికి తెరదించాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. వీరి మధ్య తలెత్తిన వివాదాన్ని పరిష్కరించి బజారునపడ్డ మండల సమాఖ్య పరువును కాపాడాలని వేడుకుంటున్నారు.




# జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి

**ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేష్**

**చిట్యాల, నవంబర్ 11 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఆకలి తీర్చేందుకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం విద్యార్థులతో కలిసి తాహసిల్దార్ ఇమామ్ భాషా షేక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఇంటర్ వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో కళాశాలలో ఉన్న 250 మంది విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. సుదూర గ్రామాల నుండి వచ్చిన విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు రామ్ చరణ్, జస్వంత్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో విధులు నిర్వహించాలి. డి.ఎస్.పి సంపత్ రావు

**చిట్యాల పోలీస్ స్టేషన్ ను తనిఖీ**

**చిట్యాల, నవంబర్ 11 ప్రభాతవార్త:**

పోలీసులు విధి నిర్వహణలో, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని డి.ఎస్.పి సంపత్ రావు అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను డీఎస్పీ సంపత్ రావు తనిఖీ చేపట్టారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన డిఎస్పి కి తొలుత సీఐ మల్లేష్, ఎస్సై లు శ్రావణ్ కుమార్, హేమలత, ఈశ్వరయ్య లు స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందించారు . తనిఖీ సందర్భంగా పెండింగ్ లో ఉన్న, పరిష్కారమైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. లాకప్, ఆయుధాగారం, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు, సిబ్బంది కిట్స్, వ్యక్తిగత పరికరాలను పరిశీలించి వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగా సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ఆధునిక దర్యాప్తు పద్ధతులను ఆకలింపు చేసుకోవాలని తెలిపారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిం చాలని, సానుకూల దృక్పధాన్ని కలిగి ఉండాలని సూచించారు. పోలీసులంటే ప్రజలకు నమ్మకం కలిగేలా వ్యవహరించి, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ సమర్ధవంతంగా, పారదర్శకంగా పనిచేయడానికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని డిఎస్పి సంపత్ రావు హామీ ఇచ్చారు. ఆయన వెంట సీఐ మల్లేష్, ఎస్సైలు శ్రావణ్ కుమార్, హేమలత, ఈశ్వరయ్య హెడ్ కానిస్టేబుల్ లు సురేందర్, చంద్రమోళి, గిరి, కానిస్టేబుళ్ళు ఏ సందీప్, అస్లాం జానీ, లాల్ సింగ్, నాగరాజు, సందీప్, క్రాంతి కుమార్, రంజిత్, శ్రీనివాస్, నాగరాణి, శ్రావణి, మమత, లలిత, జి మమత, హోంగార్డు రాజయ్య లు ఉన్నారు.



# వ్యవసాయ చట్టాలపై అవగాహన సదస్సు

మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్12, (ప్రభాతవార్త):

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని స్థానిక రైతువేదికలో మంగళవారం వ్యవసాయ చట్టాలపై ఏడిఏ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు విత్తన చట్టాలు, నకిలీ విత్తనాలు, కొనుగోలు కేంద్రాల్లో తమ హక్కులు, సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలో వివరించారు. అనంతరం అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ పూదుగుల రాజ్‌కృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని రెండు రైతువేదికల్లో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ పనిచేస్తుందని,



రైతులకు ఎలాంటి న్యాయ సహాయం కావాలన్నా పారా లీగల్ వాలంటీర్లు అందుబాటులో ఉన్నారన్నారు. వ్యవసాయ చట్టాలతో పాటు నిత్యజీవితంలో అవసరమయ్యే చట్టాలపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ నెల 15న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో తిరుపతిరెడ్డి, ఏఈవోలు రెడ్యా, సాయి ప్రకాష్, వాలంటీర్ పాపయ్య, రైతులు పాల్గొన్నారు.



మహబూబాబాద్, తొర్రూరు

## అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

### -మైనార్టీ నాయకులు యాకుబ్‌పాషా

బయ్యారం, నవంబర్11, (ప్రభాతవార్త):



మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనవని బయ్యారం మైనార్టీ నాయకులు యాకుబ్‌పాషా అన్నారు. మంగళవారం అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని యాకుబ్‌పాషా మాట్లాడుతూ కలాం విద్యావ్యవస్థకు చేసిన కృషికి ప్రతిఫలంగా కేంద్ర విద్యాశాఖ కలాం జన్మదినాన్ని జాతీయ విద్యాదినోత్సవంగా ప్రకటించిందని గుర్తుచేశారు. స్వాతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. రచయితగా అనేక పుస్తకాలు రాశారని కొనియాడారు. ఆయన 1888నవంబర్11న జన్మించి దేశానికి అనేక సేవలు అందించారని, కేంద్రప్రభుత్వం ప్రకటించిన జాతీయ విద్యా దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు జరుపుకోవాలని కోరారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆజాద్ జయంతి వేడుకలు

మహబూబాబాద్ టౌన్, నవంబర్11, (ప్రభాతవార్త):




భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 జయంతి వేడుకలను మంగళవారం స్థానిక తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మైనార్టీ గురుకులాల్లో ముస్లిం విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రవేశాలు పొంది విద్యా ఫలాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు పాల్గొని ఆజాద్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు మహ్మద్ ఇక్బాల్, ముఫ్తి అలంగీర్, జాకీర్, నజీర్‌ఖాన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

### -టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్, నవంబర్11, (ప్రభాతవార్త):

మహబూబాబాద్‌లో పలు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ పట్టణంలోని బంధం రోడ్డు పక్కన మూడు ఎలక్ట్రికల్ వైండింగ్ షాపులు, టీ షాపులో దొంగతనానికి పాల్పడి కాపర్ వైరు, విలువైన ఎలక్ట్రిక్ సామాను దొంగలించి పారిపోతుండగా రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న టౌన్ క్రైమ్ ఎస్సై వెంకటేశ్వర్లు అనుమానం వచ్చి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు నేరం ఒప్పుకున్నారు. దొంగతనానికి పాల్పడిన అప్పరాజుపల్లికి చెందిన మురళి, మహబూబాబాద్ పత్తిపాకకు చెందిన బట్టు శంకర్‌ల నుండి సొత్తును రికవరి చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు.




## భర్త ఇంటి ఎదుట భార్య నిరసన

గార్ల, నవంబర్11, (ప్రభాతవార్త):



తనకు భర్త కావాలంటూ ఓ మహిళ అత్తగారింటి ఎదుట బైఠాయించిన ఘటన గార్ల మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గార్ల మండలం పుల్లూరు గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి బోగ్గారపు నరేష్‌తో ఖమ్మం పంపింగ్‌రోడ్డుకు చెందిన బోగ్గారపు రమ్యతో నాలుగేళ్ల క్రితం వివాహమైందని వీరిద్దరి కాపురం సజావుగా సాగి ఒక పాపకూడా జన్మించింది. ఇటీవల తన భర్త అత్తమామల మాట విని తనను తరుచుగా వేదింపులకు గురిచేస్తున్నాడని ఆరోపించింది. తనను వదిలించుకొని తన భర్తకు వేరే వివాహం చేయాలని చూస్తున్నారన్నారు. ఇటీవల దసరా పండుగకు పుట్టింటికి పంపించి ఇప్పటి వరకు రమ్మని చెప్పకపోవడం, చరవాణి ద్వారా నువ్వు మాకు అక్కర్లేదని రావోద్దని చెప్పడంతో మహిళకు ఏం చేయాలో తెలియక ఖమ్మం పట్టణంలోని మహిళా పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది. మహిళా పోలీసులు వీరిద్దరిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో భార్యను తీసుకెళ్తానని హామి ఇచ్చి ఇప్పటి వరకు తీసుకెళ్లకపోవడంతో సదరు మహిళ స్వయంగా భర్త ఇంటికి రావడంతో మళ్లీ ఎందుకు వచ్చావని మెడపట్టి బయటకు గెంటేసి తాళం వేశారని తనకు న్యాయం చేయాలని భర్త తనకు కావాలని ఆరోపిస్తుంది.

## ఏఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

బయ్యారం, నవంబర్11, (ప్రభాతవార్త):



నల్లగొండలో ఈ నెల 15న జరిగే ఏఐకెఎంఎస్ తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా నాయకులు ఎస్.కె మధార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో రైతు కూలీలు, కౌలు రైతులు దోపిడి, పీడనల నుండి విముక్తి పొందడానికి సమరశీల పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటనష్టపోయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు హనుమ, మహమూద్, హచ్చు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూనియన్‌బ్యాంక్ 107వ వార్షికోత్సవం

బయ్యారం, నవంబర్11, (ప్రభాతవార్త):



యూనియన్ బ్యాంక్ 107వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బయ్యారం యూనియన్ బ్యాంకులో అధికారులు, సిబ్బంది వార్షికోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు పబ్లిక్ సెక్టార్‌లో ఉత్తమ బ్యాంకుగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కలిసికట్టుగా ఒక మెరుగైన భవిష్యత్తును రూపొందిద్దామని అన్నారు. 1919 నుండి ప్రజల విశ్వాసం పొందుతూ మీ కలలతో శక్తివంతమైన బ్యాంకింగ్ భవిష్యత్తును అందించడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. అచంచలమైన విశ్వాసం మాపై ఉంచిన అమూల్యమైన ఖాతాదారులకు, భాగస్వాములకు, వాటాదారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేనేజర్ సంతులాల్, క్యాషియర్ రాఘవరెడ్డి, ఇతర సిబ్బంది, స్పెషల్ అసిస్టెంట్ శ్యామ్, సిఎస్‌పి కరుణాకర్, ఆఫీసర్ సలీం, ఆఫీస్ అసిస్టెంట్ సంధ్య, నర్సింహారావు, గోల్డ్ అప్రైజర్ అశోక్, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

బయ్యారం, నవంబర్11, (ప్రభాతవార్త):



బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు తిరుమల చంద్రారెడ్డి, దేవిరెడ్డి తండ్రి తిరుమల నారాయణరెడ్డి గత కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి మంగళవారం తిరుమల చంద్రారెడ్డి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో తిరుమల ప్రభాకర్‌రెడ్డి, భూక్య ప్రవీణ్‌నాయక్, రాంబాబు, వెంకటపతి, తొట్టి కృష్ణ, రసమల్ల నాగేశ్వర్‌రావు, పగడాల శ్రీనివాస్ ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

## రవిరాథోడ్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**బయ్యారం, నవంబర్ 11, ప్రభాతవార్త:**

బయ్యారం మండలానికి చెందిన అక్షయ్ రవిరాథోడ్‌పై ఎమ్మార్పిఎస్ నాయకులు చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీసం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో అక్షయ్ రవిరాథోడ్ ఎక్కడ ఒకరి ప్రాథమిక హక్కులను భంగం కలిగించే విధంగా వ్యవహరించలేదని అన్నారు. కులాల అంతరాలను, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకొనుటకు న్యాయ పోరాటం చేయాలని అలాంటి ఉద్యమాలకు తుడుందెబ్బ తప్పకుండా సహకరిస్తుందని అన్నారు. ప్రశ్నించే గొంతుక రవిరాథోడ్‌పై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని లేనియెడల గిరిజనుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కోర్స నరేష్, బాలకృష్ణ, జంపయ్య, సికిందర్, సురేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబర్చిన కీర్తన

**చిన్నగూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త:**



చిన్నగూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జి.కీర్తన జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో ద్వితీయస్థానం సాదించింది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ ముప్పు/అవకాశం అనే అంశంపై గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా కీర్తన ప్రతిభ కనబర్చి రెండవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.ఎ రెహమాన్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఆమెను సత్కరించి అభినందించారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కొత్తగూడెంలో ఏర్పాటు చేయాలి

**బయ్యారం, నవంబర్ 11, ప్రభాతవార్త:**

మండలంలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం తహశీల్దారుకు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులు పద్దెనమిది ఏకరాల్లో మొక్కజొన్న పంట వేశారని, తీరా పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలతో రైతులకు పంటనష్టం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలు సూదుర ప్రాంతాల్లో పెట్టడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ వ్యాపారస్థులు తమకు ఇష్టం వచ్చిన ధరకు కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. మండలంలోని కొత్తగూడెం, రామగుండాల పంచాయతీల పరిధిలో కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర క్వింటాల్‌కు ఇరువైనాలుగు వందలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూణెం బిక్షం, వెంకటేశ్వర్లు, రైతులు మోహన్, బాలకృష్ణ, రామ్మూర్తి, రాజు, నవీన్, మోహన్, రామ్మూర్తి, మనోజ్, బాబు, శరత్ పాల్గొన్నారు.



## రాష్ట్ర ఉద్యమకారుల సంఘం వర్కింగ్ ప్రసిడెంట్‌గా నాగేశ్వరరావు

**గార్ల, నవంబర్ 11, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం వర్కింగ్ ప్రసిడెంట్‌గా గార్ల మండలానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు భూక్య నాగేశ్వర్‌రావును రాష్ట్ర ఉద్యమకారుల సంఘం గౌరవ అధ్యక్షులు పిడమర్తి రవి ఎంపిక చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి 2001నుండి2014 వరకు ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించి ఎంతోమంది ఉద్యమకారులను విద్యార్థి ఉద్యమకారులను తీర్చిదిద్దితన ప్రాణం సైతం లెక్కచేయకుండా జైలుజీవితం గడిపినట్లు తెలిపారు. తనకు ఈ పదవి అప్పగించినందున పిడమర్తి రవికి మండల ఉద్యమకారుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## శక్తివంతమైన సమాజ నిర్మాణానికి విద్యనే ఆయుధం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 11 ప్రభాతవార్త :**



శక్తివంతమైన సమాజ నిర్మాణానికి విద్యనే ఆయుధం" అని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. నవంబర్ 11 జాతీయ విద్యా దినోత్సవం" సందర్భంగా, కేయూ పరిపాలన భవనం ప్రాంగణంలో మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో సంచాలకులు డాక్టర్ కనీజ్ ఫాతిమా సమన్వయంతో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆచార్య ప్రతాప్‌రెడ్డి, అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, అబుల్ కలాం ఆజాద్ గొప్ప ముందుచూపు కలిగిన మార్గదర్శి అని, భారతదేశ మొదటి విద్యామంత్రిగా ఆయన అందించిన సేవలు అపూర్వమైనవి అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ, నేటి యువత మోలానా ఆజాద్ స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు. డాక్టర్ అసిం ఇక్బాల్ వందన సమర్పణ చేశారు.

## బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ కాంగ్రెస్ దొంగనాటకాలు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 11 ప్రభాతవార్త :**

బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ నాటకాలు ఆడుతున్నాయని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ల విషయంలో పార్లమెంట్‌ను స్తంభింప చేయాల్సిన కాంగ్రెస్ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ఆరోపించారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలోని ఎస్డీఎల్సీ ప్రాంగణంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ నేతృత్వంలో విద్యార్థులు 2వరోజు ధర్మ పోరాట దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కూరపాటి వెంకటనారాయణ దీక్షా శిబిరాన్ని ప్రారంభించి, అనంతరం ఆయన ధర్మపోరాట దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా కాంగ్రెస్‌పార్టీ బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి ప్రభుత్వంపై పోరాడకుండా చేతులు దులుపుకుంటే బీసీ సమాజం చూస్తూ ఊరుకోబోదన్నారు. అన్నివర్గాల వారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కల్పించిన కేంద్ర ప్రభుత్వం బీసీల జనాభా దామాషా రిజర్వేషన్లను ఎందుకు కల్పించడంలేదని ఆయన ప్రశ్నించారు. స్వాతంత్రం సిద్ధించినప్పటి నుండి బీసీలకు రాజకీయంగా చట్టసభల్లో రిజర్వేషన్లులేని కారణంగా బీసీలు విద్యా, ఉద్యోగ, వ్యాపార, వాణిజ్యంలాంటి అన్ని రంగాలను అగ్రవర్ణాలు కబ్జా చేసి బీసీలను బానిసలుగా వాడుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ బడ్జెట్ సృష్టించేది బీసీలైతే అధికారం చేబూని బీసీలు సృష్టించిన బడ్జెట్ ను నిలువునా దోచుకుంటున్నారన్నారు. అదేవిధంగా బీసీలను మోసం చేసి భూస్థాపితం అయిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం ఆ పార్టీ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘాని మల్లేశ్వర్, డాక్టర్ చిర్రరాజు గౌడ్, ఆకుతోట శ్రీనివాస్, చీకటి శ్రీను, వేణు, మంద వీరస్వామి, వేముల మహేందర్ గౌడ్, ఏదునూరి రాజమోళి, నాగరాజు పటేల్, నాగరాజు, సూర్య కిరణ్, అజయ్ సింగ్, అన్వేష్, నాగరాజు, రాజశేఖర్, గణేష్, నవీన్, సురేందర్, అనిల్, రవితేజ, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పదవిలో ఉన్నా లేకపోయినా కార్యకర్తలకు కష్టం వస్తే అండగా ఉండి ఆదుకుంటా

### మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్

**నరసింహుల పేట నవంబర్ 11 ప్రభాతవార్త**



పదవిలో ఉన్న లేకపోయినా డోర్నకల్ నియోజకవర్గం లోని ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా తాను అండగా ఉండి ఆదుకుంటానని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని జయపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పాశం బుచ్చిరెడ్డి మృతి చెందడంతో వారి భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ తాను అధికారులు ఉన్నా లేకపోయినా ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా వారికి అండదండగా ఉండి కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని కార్యకర్తలకు భరోసా కల్పించారు ఈ పరామర్శ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి సత్తిరెడ్డి శీను సురేష్ లింగారెడ్డి బిక్షం శేషయ్య వినయ్ వీరారెడ్డి వెంకటేశ్వర్లు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినికల రమేష్

**నర్సింహులపేట నవంబర్ 11 ప్రభాతవార్త**

డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో నర్సింహులపేట మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దామని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చెక్కును పంపించేసి అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ నిధులు అండగా ఉంటుందని డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రాజకీయంతో సంబంధం లేకుండా సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించడం పట్ల ఎమ్మెల్యేకు మండల ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్వాల శ్రీనివాస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ యూత్ మండల అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ రేఖ అనిల్ యాదవ్ వెంకటేష్ పరుశరాములు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగాన్ని విస్మరిస్తున్న పాలకులు

***గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త***

దేశంలో, రాష్ట్రంలో పాలకులు విద్యా రంగాన్ని విస్మరిస్తున్నారని పిడిసిఎస్ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం అన్నారు. గూడూరులో మంగళవారం నిర్వహించిన పిడిఎస్‌యు 18వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల సమస్యలపైననే కాకుండా దేశంలో సమసమాజ నిర్మాణం సాధన దిశగా కూడా పిడిఎస్‌యు పోరాడుతున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ వార్షిక బడ్జెట్‌లలో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయిస్తున్నారని ఆరోపించారు. ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తూ ఉన్నత విద్యను గాలికి వదిలేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రోజురోజుకు కార్పోరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని మరో పక్క ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు ఉద్యమించాల్సిన అవసరం




ఉందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం దిశగా పిడిఎస్‌యు సమరశీల పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు మండల కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. అధ్యక్షుడిగా ఇడంపాక యోగేశ్వర్, ఉపాధ్యక్షుడిగా జస్వంత్, కార్యదర్శులుగా సంపంగి చరణ్, ఎండి సమీర్, కోశాధికారిగా అంగోత్ సంజీవ్‌లతో పాటు మరో ఏడుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి బోనగిరి మధు, వివిధ హాస్టల్ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వేతన సవరణ రాజ్యాంగం కల్పించిన హక్కు

***గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త***

ధరల పెరుగుదలకు అనుగుణంగా జీతభత్యాలను సవరించి వారి కొనుగోలు శక్తి క్షీణించకుండా గౌరవ ప్రదమైన జీవితం గడిపేలా చూసేందుకు ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతన సవరణ చేయడమనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ అన్నారు. మండలంలోని అయోధ్యాపురం పాఠశాల ప్రాంగణంలో మంగళవారం జరిగిన టిపిటిఎఫ్ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేతన సవంరణ అనేది ప్రభుత్వాల దయాదాక్షిణ్యం కాదని న్యాయంగా, భాధ్యతగా అమలు చేయాల్సిన ప్రక్రియ అని అన్నారు. పే రివిజన్ అమలు చేయాల్సిన గడువు ముగిసి రెండు సంవత్సరాలు దాటినా రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలేమయ్యాయని ప్రశ్నించారు.



ప్రస్తుతం నడుస్తున్న ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు సరిపడ కల్పించలేని ప్రభుత్వం రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, ఫౌండేషన్ స్కూల్స్ స్థాపిస్తామని చెపుతూ ప్రజలను, ఉపాధ్యాయులను మానసిక ఆందోళనకు గురి చేస్తున్నదన్నారు. వేలకోట్లు అప్పులు తెచ్చి కొత్త పాఠశాలలు ఏర్పాటు చేయడం సరైంది కాదని ఉన్న విద్యా విధానాన్ని కామన్‌స్కూల్ విద్యా విధానంగా మార్చి ప్రజలను ఆర్థిక భారం నుండి కాపాడాలని అన్నారు. ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు చీకటి ఉపేందర్, ఈక ఆదినారాయణ, తీగల రమేష్, వెంకన్న, ఊకె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

***కొత్తగూడ నవంబర్ 11 ప్రభాతవార్త :***

కేజీబీవీ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మరియు జెడ్పిహెచ్ఎస్ కోమాట్లగూడెం లోని విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పెన్నులు, పెన్సిల్స్ లను జిల్లా విద్యాశాఖ అధికారి దక్షి ణామూర్తి ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్య ద్వారానే అసమానతలు తొలగుతాయని, స్వతంత్ర భావాలు ఏర్పడుతాయిని స్త్రీలకు విద్య అత్యంత ఆవశ్యకమని ప్రతి ఒక్కరూ విద్య పట్ల ఆసక్తి తో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగ పడాలని అన్నారు. తోలుత ఈరోజు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా కేజీబీవీలో మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహబూబాబాద్ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు మైస శ్రీనివాసులు మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులు వినడం, చూడడం, రాయడం, మాట్లాడడం చేస్తే ప్రతి విద్యార్థి తప్పకుండ విషయ పరిజ్ఞానము పొందుతారని అన్నారు. కొత్తగూడ,




గంగారం మండల విద్యాధికారులు గుమ్మడి లక్ష్మనారాయణ, ఆరోజు రమాదేవి మాట్లాడుతూ కాళోజి వాకర్స్ పంపిణి చేసిన స్టడీ మెటీరియల్ ను చదివి మంచి యోగ్యతతో ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులను కోరారు. గత సంవత్సరం మరియు ఈ విద్యా సంవత్సరం కూడా స్టడీ మెటీరియల్ పంపిణి చేసిన వాకర్స్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ వెంకటేశ్వర్లు, బూర్ల ప్రభాకర్, మూడు మోహన్, కుంజ రాంబాబు, భానోత్ కిషన్, పెనుక లక్ష్మణ్, తోడేటి వెంకన్న, వట్టం శంకర్, గుగులోత్ దేవుసింగ్, వాసం నాగేశ్వర్ రావు, కేజీబీవీ ప్రత్యేక అధికారినులు వంక సుజాత, సౌమ్య, బుర్కా చిన వెంకటయ్య, పెనుక వీరాస్వామి, శ్రీకళ, మల్లెల సాంబయ్య, ఇతర ఉపాధ్యా యులు పాల్గొన్నారు.




## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ

***గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త***



గూడూరు పోలీస్‌స్టేషన్‌ను మహబూబాబాద్ డిఎస్‌పి తిరుపతిరావు మంగళవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా సిబ్బంది ప్రదర్శించిన విధినిర్వహణలో ఉపయోగించే మెటీరియల్‌ను డిఎస్‌పి పరిశీలించారు. వారితో మాట్లాడి విధులు, దర్యాప్తు పద్ధతులు, నేరాల నివారణకు సంబంధించిన పలు అంశాల గురించి పలు సూచనలు చేసారు. ప్రజలతో సత్సంబంధాలను మరింత నెలకొల్పుకొని నేరాల నివారణలో చురుకైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ తనిఖీలో గూడూరు సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ

***కొత్తగూడ నవంబర్ 11 ప్రభాతవార్త :***



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లలు పంపిణీ కార్యక్రమాన్ని కొత్తగూడెం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ డెవలప్ మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి నీ జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వర్రావు ల ఆధ్వర్యంలో 10 చెరువులు, కుంటలకు గాను 72,000 చేప పిల్లలను పంపిణీ చేశారు. ముందుగా పెగడపల్లి గ్రామ మత్స్యకారులకు 25000 చేపలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మల్లెల లక్ష్మణ్, మత్సశాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

***కేసముద్రం, నవంబర్ 11, ప్రభాతవా***

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎంఈఓ కాలేరు యాదగిరి, ఎస్సై క్రాంతి కిరణ్ కోరారు. బాలల దినోత్సవం నేపథ్యంలోకేసముద్రం మండలం కల్వల ప్రభుత్వ ఆదర్శ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలు ప్రారంభించి వారు మాట్లాడారు. విద్యార్థులు ఆటపాటలతో పాటు విద్యలో కూడా ముందుంటూ ఉన్నత స్థానంలో నిలిచి గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం ఎంఈఓ, ఎస్సై లను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఎంఈఓ బాలికల హాస్టల్ సందర్శించి మధ్యాహ్న భోజనం గురించి పలు సూచనలు ఇచ్చారు. హాస్టల్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మెనూ చార్టు అందరికీ కనిపించేలా పెట్టాలని ఆదేశించారు.

## విదేశీ విద్యానిధికి దరఖాస్తుల చేసుకోవాలి

***భువనగిరి రూరల్ నవంబర్ 11 ప్రభాతవార్త:***

2025 26 విద్యా సంవత్సరానికి గాను అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకము (తివీజువి) క్రింద యస్.సి కులములకు చెందిన అర్హులైన విద్యార్థినీ / విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులకు ఉపకార వేతనముల కొరకు ధరఖాస్తు చేసుకోదలచిన వారు ఈనెల 19 లోగా ధరఖాస్తు చేసుకోవాలని జ్కి ఒక ప్రకటన లో తెలిపారు.

## బిర్సా ముండా పోరాటం దేశానికే ఆదర్శం

***కొత్తగూడ, నవంబర్ 11, ప్రభాతవార్త***

బిర్స ముండా పోరాటం దేశానికే ఆదర్శమని, ఆదివాసీలు బిర్స ముండా స్పూర్తితో ఈనెల 15న ఆయన జయంతిని ఉమ్మడి కొత్తగూడ మండలంలోని ప్రతి ఆదివాసిగూడెం లో నిర్వహించుకోవాలని తుడుం దెబ్బ నాయకులు కోరారు. దేశ స్వాతంత్ర పోరాటంలో గిరిజన పోరాట యోధులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. ఎందరో ఆదివాసీ పోరాట యోధులు దేశ స్వాతంత్రం కోసం, ఆదివాసీల స్వేచ్ఛ, హక్కుల కోసం జల్ జంగిల్ జమిన్ నినాదంతో పోరాడారన్నారు. ఆయన పోరాటం ఫలితంగా ఏర్పడిన ప్రత్యేక ఝార్ఖండ్ రాష్ట్రం లో ఎయిర్పోర్ట్, రైల్వేస్టేషన్, పోస్టల్ స్టాంప్స్, యూనివర్సిటీ లకు బిర్స ముండా పేరు పెట్టడం, పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో బిర్స ముండా చిత్ర పటాన్ని పెట్టడం ఆయన పోరాట స్పూర్తికి నిదర్శనమన్నారు. అంతటి గొప్ప నాయకుడిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి 2021 నవంబర్ 15న జన జాతీయ గౌరవ్ దివాస్ గ ప్రకటించిందన్నారు. ఇటీవల కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ దేశంలో ఉన్న అన్ని విద్య సంస్థలల్లో బిర్స ముండా జయంతి వేడుకలను నిర్వహించాలని కోరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు పూనేం సందీప్ కుమార్, మల్లెల సారయ్య, కుంజ నర్సింగా రావు, తుర్స క్రిష్ణ, కల్తీ వీర స్వామి, ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకుడు కల్తీ ఏల్లయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటరియల్ పంపిణి

**గంగారం, నవంబర్ 11, ప్రభాతవార్త.**

మహబూబాబాద్ కాళోజీ వాకర్స్ అసోసియేషన్, గుడ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గంగారంకేజీబీవీలో, కోమాట్లగూడెం జెడ్పిఎచ్ఎస్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పెన్నులు, పెన్సిల్స్ డి ఈ ఓ దక్షి ణమూర్తి చేతుల మీదుగా అందజేశారు. ముందుగా జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా కేజీబీవీ లో మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డి ఈ ఓ మాట్లాడుతూ విద్య ద్వారానే అసమానతలు తొలగుతాయని, ప్రతి ఒక్కరూ విద్య పట్ల ఆసక్తి తో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగ పడాలని అన్నారు. కాళోజి వాకర్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు మైస శ్రీనివాసులు మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులు వినడం, చూడడం, రాయడం, మాట్లాడడం చేస్తే ప్రతి విద్యార్థి తప్పకుండ విషయ పరిజ్ఞానము పొందుతారని అన్నారు. గంగారం, కొత్తగూడ ఎం ఈ ఓ లు మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మేడ వెంకటేశ్వర్లు, బూర్ల ప్రభాకర్, మూడు మోహన్, కుంజ రాంబాబు, భానోత్ కిషన్, పెనుక లక్ష్మణ్, తోడేటి వెంకన్న, వట్టం శంకర్, గుగులోత్ దేవుసింగ్, వాసం నాగేశ్వర్ రావు, కేజీబీవీ ఎస్ ఓ లు వంక సుజాత, సౌమ్య, బుర్కా చిన్నా వెంకటయ్య, పెనుక వీరాస్వామి, శ్రీకళ, మల్లెల సాంబయ్య పాల్గొన్నారు.

# ఆరోగ్యసూత్రాలు పాటిస్తూ క్రీడలను హాబీగా మార్చుకోవాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**రఘునాథపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త :**



విద్యార్థులు ఆరోగ్యసూత్రాలను పాటించాలని, అదేవిధంగా క్రీడలను హాబీగా మార్చుకుని ఆటలు ఆడటం వలన మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉంటారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. మంగళవారం మహాత్మాజ్యోతి బాపులే రఘునాథపల్లి బాలికల



పాఠశాల కరుణపురం జెఎంజె ప్రాంగణంలో ప్రారంభమైన ఏరెస్ట్ వైల్ స్పోర్ట్స్ మీట్ 2025-26 ప్రారంభ సభకి ముఖ్య అతిథిగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నదని, అమ్మాయిలు బాగాతిని మంచిగా చదవలన్నారు. గత పదవ తరగతి పరీక్షల్లో అమ్మాయిలే ఎక్కువ మార్కులు సాధించారన్నారు. ఉన్నతమైన విద్య కెరీర్‌లో మంచిగా సెటిల్ అయ్యేందుకు దోహద పడుతుందన్నారు. విద్యార్థులు ఆరోగ్యసూత్రాలు పాటించాలని, మానసిక ఆరోగ్యానికి ఆటలు ఆడితేశరీరకంగా దృఢంగా ఉంటారన్నారు. క్రీడలు ఒక హాబీల మారాలని, క్రీడల్లో రాణించే వారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, క్రీడలు మానసిక ఉల్లాసాన్నే కాదు మంచి కెరీర్‌కి గొప్ప అవకాశాలుగా మారుతాయన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కోసం రూపొందించిన దిక్సూచి కార్యక్రమంలో ఆటలకు కూడా ప్రాధాన్యత కల్పించామని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే హెల్త్ కార్డులను కూడా ఇచ్చామని, ఇందులో భాగంగా మెడికల్ అధికారులు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం అన్ని పరీక్షలు చేస్తారన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్‌కి 18పాఠశాలల, కళాశాలల నుండి 800మంది విద్యార్థులు 3రోజుల పాటు వివిధ ఆటలలో పాల్గొననున్నారు. ఆర్‌సీఓ రాజకుమార్, డీసీఓ, ఎంజెపీ ప్రిన్సిపాల్స్, స్టేషన్‌ఘనపూర్ ఎంఈఓ కొమురయ్య పాల్గొన్నారు.



# భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**-రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్**

**-టీఎస్ జెన్కో సిఎండి హరీష్..**

**మల్హర్‌రావు, నవంబర్ 11, ప్రభాతవార్త**




మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో టీఎస్ జెన్కో ఆధ్వర్యంలో ఏఎమ్ ఆర్ సంస్థ నిర్వహిస్తున్న తాడిచర్ల-1 కోల్ బ్లాక్ ఓపెన్‌కాస్ట్ మైన్‌కు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ తెలిపారు. మంగళవారం జెన్కో సీఎండీ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్, కోల్ డైరెక్టర్‌లతో కలిసి తాడిచర్ల-1 కోల్ బ్లాక్ ఓపెన్‌కాస్ట్ మైన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మైనింగ్ కార్యకలాపాలు, ఉత్పత్తి ప్రక్రియ, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ చర్యలు వంటి అంశాలను పరిశీలించారు. మైనింగ్ ప్రాంతం నుండి తాడిచర్ల గ్రామాన్ని, వాహన ప్రాంగణం, యంత్రాలను, ఫీడర్ బ్రేకర్ పరిశీలించారు. భూసేకరణకు సంబంధించిన పరిహారం పంపిణీ, పునరావాస చర్యలు వంటి విషయాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఎంఆర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. భూసేకరణ, పునరావాస చర్యలు న్యాయబద్ధంగా, పారదర్శకంగా, వేగంగా పూర్తిచేయాలని సూచించారు. అనంతరం తాడిచర్ల నుండి కేటీపీపీ వరకు కన్వేయర్ బెల్ట్ నిర్మాణం, రవాణామార్గం, దూరాభారాలపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు కన్వేయర్ బెల్ట్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, రహదారి మార్గం, భద్రతా చర్యలు మరియు అవసరమైన నిర్వహణ ప్రక్రియపై వివరాలు అందించారు. కన్వేయర్ బెల్ట్ నిర్మాణం పూర్తయితే రహదారి రవాణాపై భారం తగ్గి సమర్థవంతంగా బొగ్గు పంపిణీ జరుగుతుందని తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా రానున్న రోజుల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా జరగాలని ఆయన సూచించారు. కెటిపిపిలో 28 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, కోల్ డైరెక్టర్ రాగ్యా, విద్యుత్తు శాఖ ఈడి లక్ష్మయ్య, కెటిపిపి సీఈ శ్రీ ప్రకాష్, ఎస్ఈ ముత్యాల రావు, అదనపు కలెక్టర్ పదాల అశోక్ కుమార్, విద్యుత్తు శాఖ ఎస్ఈ మల్సూర్ నాయక్, తహసీల్దార్ రవి కుమార్, ఏఎంఆర్ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి చేయాలి

**-రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్**

**-కెటిపిపి 1, 2 యూనిట్లను పరిశీలించిన అధికారులు**

**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కెటిపిపి 1, 2 యూనిట్లను మంగళవారం రాత్రి రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ పరిశీలించారు. ఆయనతో పాటు జెన్కో సిఎండి హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉత్పత్తి స్థితిగతులు, యూనిట్ల పనితీరు, బొగ్గు సరఫరా, యంత్రాంగా నిర్వహణపై అధికారులు వివరాలు తెలిపారు. ఉత్పత్తి నిరాటంకంగా కొనసాగేందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సూచించారు. భద్రతా ప్రమాణాలు, నిర్వహణ ప్రణాళిక, యంత్రాల పనితీరును పర్యవేక్షించి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. తరువాత బొగ్గు నిల్వలు, బాయిలర్ సెక్షన్, కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అధికారులు మెరుగుదలలకు సంబంధించి పలు సూచనలు చేశారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బందిని ప్రశంసిస్తూ, యూనిట్లు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఈడి లక్ష్మయ్య, సిఈ ప్రకాష్, ఎస్ఈ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఆజాద్ జయంతి వేడుకలు

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



భారతరత్న మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతిని పురస్కరించు కొని మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్‌టొప్పో, అనిల్‌కుమార్‌లతో కలిసి ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు శ్రీనివాస్, పురుషోత్తం, దక్షిణమూర్తి, సురేష్, శ్రీనివాస్, మురళి, శ్రీరాములు, నజీర్ హైమద్‌ఖాన్, రంజిత్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# వేస్ట్ వస్తువులతో ఆదాయాన్ని సంపాదించాలి

**-ఎన్‌జీసీ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాసాగర్**

**కాటారం, నవంబర్ 11, ప్రభాతవార్త**



కాటారం సబ్ డివిజన్ పరిధిలో మంగళవారం "వేస్ట్ టూ వెల్త్" ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాటారం, మాహాదేవపూర్, మహాముత్తారం, మలహర్, పలిమెల మండలాల నుండి సుమారుగా 23 పాఠశాలలు వేస్ట్ పదార్థాలతో పనికి వచ్చే, అలంకరణంగా ఉపయోగపడే, ఇంటిలో అలంకరణకు ఉపయోగపడే వస్తువులను తయారు చేసి ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ..మన పరిసరాలలో ఇంట్లో ఏర్పడే చెత్త నుండి ఈ వేస్ట్ నుండి ఉపయోగకరమైనటువంటి వస్తువులను తయారు చేసే, పర్యావరణాన్ని కాపాడాలని, పొల్యూషన్‌ను తగ్గించి వేస్ట్ నుండి ఆదాయాన్ని సంపాదించవచ్చునని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ.3000/-, ద్వితీయ బహుమతిగా రూ.2000/-, తృతీయ బహుమతిగా రూ.1000/- అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ మహాదేవపూర్ గర్ల్స్ విద్యార్థులు రూ.3000/- నగదు బహుమతిని పొందారు. ద్వితీయ బహుమతిగా ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు రూ.2000/- నగదు బహుమతిని పొందారు. తృతీయ బహుమతిగా గుడ్ మార్నింగ్ హైస్కూల్ రూ.1000/-నగదు బహుమతి పొందటం జరిగిందన్నారు. వీటితో పాటు మూడు కన్సోలేషన్ బహుమతులు అయినటువంటి మాంటిసోరీ హై స్కూల్‌కాటారం, చింతకాని జడ్పీహెచ్ఎస్ కాటారం పాఠశాల విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.స్వామీ, మండల విద్యాశాఖ అధికారిణి శ్రీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమలింగం, ఎఫ్‌పిఎస్‌టి జనరల్ సెక్రటరీ గండు రాజబాబు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడా క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఏర్పాటు

**-రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, జెన్కో సీఎండి హరీష్**

**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కెటిపిపి కాలనీ డిఏవి ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, జెన్కో సీఎండి హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు బాస్కెట్ బాల్ వేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను గుర్తించి, వారిలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆరోగ్య ధోరణి, జట్టు భావన పెంపొందుతుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఆధునిక సదుపాయాలతో కోర్టు నిర్మాణం చేసినందుకు అధికారులు సిబ్బందిని అభినందించారు. థర్మల్ డైరెక్టర్ రాజ శేఖర్ రెడ్డి, జెన్కో ఈడీ లక్ష్మయ్య, సీఈ శ్రీ ప్రకాశ్ డిఏవి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.